News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :127 | ఖమ్మం | ఆదివారం, జూన్ 22, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది



- బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్న మంత్రి పొంగులేటి
- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల వినతులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం

వివరాలు 2లో..

## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే: సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

- సింధూ నదీ జలాల ఒప్పందం పునరుద్ధరణ ఉండదని అమిత్ షా స్పష్టం
- పాకిస్థాన్ ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ
- పాక్‌కు వెళ్లే నీటిని కెనాల్ ద్వారా రాజస్థాన్‌కు మళ్లిస్తామని వెల్లడి

వివరాలు 2లో..



# రియల్ ఎస్టేట్‌పడిపోలే.. పెరిగింది..

## ఫిబ్రవరిలో హైదరాబాద్లోనే 5,900 ఇండ్ల రిజిస్ట్రేషన్



- పడిందనేటోళ్లు కండ్లు తెరిచి చూస్తే వాస్తవాలు కనిపిస్తయ్: శ్రీధర్ బాబు
- రియల్ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగంలో 15.4 శాతం వృద్ధి
- నిర్మాణ రంగం 11.97 శాతం పెరిగింది
- టైమ్స్ హెూం హంట్ ప్రాపర్టీ ఎక్స్?పో ప్రారంభించిన మంత్రి

రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గిందంటూ కొందరు కావాలనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఐటీ, ఇండస్ట్రీస్ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. రియల్?ఎస్టేట్ వ్యాపారం పడిపోయిందంటున్న వాళ్లు ఒక్కసారి కళ్లు తెరిచి చూడాలని, అన్ని వాస్తవాలు తెలుస్తాయని ఆయన అన్నారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం ఏటేటా వృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. శనివారం (%యబఅవ% 21) హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్?లో 'టైమ్స్? హెూం హంట్? ప్రాపర్టీ ఎక్స్?పో 2025'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రియల్ ఎస్టేట్, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగంలో 15.4 శాతం వృద్ధి రేటు నమోదైందని తెలిపారు. నిర్మాణ రంగం 11.97 శాతం వృద్ధి చెందిందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఈ రంగం నుంచే రూ.80 వేల కోట్లు సమకూరాయన్నారు. "తెలంగాణ సర్వీసెస్ ఎకానమీలో ఈ రంగం వాటా 24.9 శాతం. ప్రస్తుతం రెరా దగ్గర 9,744 రియల్ ఎస్టేట్ ప్రాజెక్ట్స్ రిజిస్టర్ అయ్యాయి. ఇవి కేవలం లెక్కలు కాదు. కాంగ్రెస్? హయాంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం నెమ్మదించిందటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి చెంప దెబ్బ" అని వివరించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఒక్క హైదరాబాద్ లోనే 5,900 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగాయని మంత్రి శ్రీధర్? బాబు తెలిపారు. మొత్తం రిజిస్ట్రేషన్లలో రూ.కోటి, అంత కంటే ఎక్కువ ధర గల ఇండ్ల వాటా 18 శాతంగా ఉందన్నారు. ఈ తరహా ఇండ్ల కొనుగోలులో వార్షిక వృద్ధి రేటు 58 శాతంగా ఉందని నైట్?ఫ్రాంక్ రిపోర్టు వెల్లడించిందని గుర్తు చేశారు. "రాష్ట్రంలో అర్హులైన వారందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తం. తొలి దశలో 4.16 లక్షలు ఇచ్చాం. ప్రతి ఒక్కరూ తలెత్తుకొని గౌరవప్రదంగా జీవించాలనే సంకల్పంతోనే ఈ పథకానికి శ్రీకారం చుట్టాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న నిర్మాణ రంగం అభివృద్ధికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తున్నం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా ఈ రంగానికి అవసరమైన అత్యుత్తమ నైపుణ్య మానవ వనరులను తయారు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నం. బిల్డర్లు, కొనుగోలుదారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. నిర్మాణ రంగ అభివృద్ధికి ఎలాంటి చర్యలు తీసుకోవడానికైనా సిద్ధంగా ఉంది. ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దు. ధైర్యంగా అడుగు ముందుకు వేయండి" అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ, గంద్ర సత్యనారాయణ రావు, క్రెడాయ్ ప్రెసిడెంట్ జైదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసా జమ చేయకుంటే.. ఓఆర్ఆర్‌ను దిగ్బంధిస్తాం

- కోర్టులు మొట్టికాయలు వేసినా ప్రభుత్వ తీరు మారట్లే
- మాజీ మంత్రి హరీశ్‌రావు



రైతుభరోసా జమకాని రెండు లక్షల మంది అన్నదాతలతో ఔటర్ రింగ్ రోడ్డు(ఓఆర్ఆర్)ను దిగ్బంధిస్తామని మాజీ మంత్రి, భారాస సీనియర్ నేత హరీశ్‌రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఓఆర్ఆర్‌ను ఆనుకొని ఉన్న మండలాల్లో రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. అర్హులందరికీ నిధులు జమ చేయకుంటే మహేశ్వరం, మేడ్చల్ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి వంటి భారాస నేతల సహకారంతో దిగ్బంధ కార్యక్రమం చేపడతామన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన 20వేల మందికి రైతుభరోసా జమకాలేదంటూ శనివారం జిన్నారంలోని అంబేడ్కర్ కూడలిలో నిర్వహించిన రైతు మహాధర్నాకు హరీశ్‌రావు హాజరై మాట్లాడారు. 'ముఖ్యమంత్రి పటాన్‌చెరు నియోజకవర్గంపై పగపట్టడంలో అర్థం లేదు. ఆయన ఎనుమల రేవంత్‌రెడ్డి కాదు.. కోతల రేవంత్‌రెడ్డి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతులకు భరోసా ఇస్తామంటూ పటాన్‌చెరు, మేడ్చల్ నియోజకవర్గాల అన్నదాతలకు మొండిచేయి చూపడం సరికాదు. కొవిడ్ సమయంలో తీవ్ర ఆర్థిక కష్టాలున్నా.. రైతులకు కేసీఆర్ అండగా నిలిచారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఓట్లు వచ్చినప్పుడే రైతుభరోసా నిధులు జమచేస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలి.

**కేసులు పెట్టినా.. ప్రజల పక్షాన పోరాడతాం**

గతంలో నేను మానకొండూరులో జరిగిన సమావేశంలో ఎగవేతల రేవంత్‌రెడ్డి అంటే కేసు పెట్టారు. ఇప్పుడు కోతల రేవంత్ అంటే

వివరాలు 2లో..

## ఇరాన్‌కు ఎదురుదెబ్బలు

- ఇజ్రాయెల్ దాడుల్లో ముగ్గురు కీలక ఐఆర్‌జీసీ కమాండర్ల మృతి
- ఇస్ఫాహాన్ అణుకేంద్రం ధ్వంసం
- ఫలించని ఐరోపా నేతల దౌత్యం




ఇజ్రాయెల్‌తో శనివారం తొమ్మిదోరోజు యుద్ధంలో ఇరాన్‌కు ఎదురుదెబ్బలు తగిలాయి. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కోర్(ఐఆర్‌జీసీ)కు చెందిన ముగ్గురు కీలక కమాండర్లను ఇజ్రాయెల్ సైన్యం(ఐడీఎఫ్) మట్టుబెట్టింది. అణుస్థావరాలే లక్ష్యంగా దాడులనూ తీవ్రతరం చేసింది.

వివరాలు 2లో..

## విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం.. 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

- ఏపీ ప్రభుత్వ యోగాంధ్ర-2025 గిన్నిస్ రికార్డు నమోదు
- విశాఖలో 3 లక్షల మందికి పైగా ప్రజల భాగస్వామ్యం
- 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు ఈ ఘనత
- రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు సాగిన యోగాసనాలు
- గతంలో సూరత్‌లో నెలకొల్పిన రికార్డును అధిగమించిన ఏపీ

వివరాలు 2లో..



## ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా 'యోగాంధ్ర' కార్యక్రమం



- విశాఖలో యోగాంధ్ర అద్భుతంగా జరిగిందని మంత్రి లోకేశ్ ఆనందం
- ప్రజల చైతన్యంతోనే ఈవెంట్ విజయవంతం అయిందన్న లోకేశ్
- అమరావతే పరిపాలనా రాజధాని, అన్ని ప్రాంతాలకూ అభివృద్ధి
- విశాఖను దక్షిణ భారత ఐటీ హబ్‌గా తీర్చిదిద్ది 5 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యం

వివరాలు 2లో..

## హైడ్రా అంటే కూల్చివేతలు జరిపే సంస్థ కాదు!

- సొంతింటి కలను నిజం చేయడంలో బ్యాంకుల పాత్ర చాలా ముఖ్యమని హైడ్రా కమిషనర్
- ఇంటి రుణాలిచ్చే ముందు బ్యాంకర్లు అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచన
- హైడ్రా ఏర్పాటయ్యాక నిర్మించిన అక్రమ నిర్మాణాలను కచ్చితంగా తొలగిస్తామని హెచ్చరిక
- పర్యావరణ హితమైన నగరాభివృద్ధే హైడ్రా ప్రధాన లక్ష్యమని వెల్లడి
- హైదరాబాద్‌ను వరదల్లేని నగరంగా తీర్చిదిద్దుతామని స్పష్టీకరణ



గత ఏడాది జులై 19న హైడ్రా ఏర్పాటైందని, సంస్థ ఆవిర్భావానికి ముందున్న నివాస ప్రాంతాలు, అనుమతులు పొంది నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల జోలికి వెళ్లబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అయితే, హైడ్రా ఏర్పాటైన తదుపరి చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కచ్చితంగా తొలగిస్తామని స్పష్టం చేశారు.

వివరాలు 2లో..

## బ్రెజిల్ లో ఘోరం... హాట్ ఎయిర్ బెలూన్ మంటల్లో చిక్కుకుని 8 మంది దుర్మరణం


- శాంటా కాటరినా రాష్ట్రంలో శనివారం ఉదయం ఘటన
- గాలిలో ఉండగానే బెలూన్‌కు నిప్పంటుకున్నట్లు అధికారులు వెల్లడి
- ప్రయా గ్రాండే నగరంలో కూలిపోయిన టూరిజం బెలూన్



బ్రెజిల్ దేశంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పర్యాటకులతో ప్రయాణిస్తున్న ఒక హాట్ ఎయిర్ బెలూన్ గాలిలో ఉండగానే మంటల్లో చిక్కుకుని కూలిపోయింది. ఈ దుర్ఘటనలో కనీసం 8 మంది మరణించగా, మరో 13 మంది గాయపడ్డారు. ఈ విషాద ఘటన శనివారం ఉదయం దక్షిణ బ్రెజిల్‌లోని శాంటా కాటరినా రాష్ట్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే, శాంటా కాటరినా రాష్ట్రంలోని ప్రయా గ్రాండే నగరంలో శనివారం తెల్లవారుజామున

వివరాలు 2లో..

## యోగా డే ఘన విజయంపై సీఎం చంద్రబాబు సమీక్ష.. అధికారులకు అభినందనలు



- విశాఖ కలెక్టరేట్‌లో మంత్రులు, అధికారులతో చంద్రబాబు సమావేశం
- ప్రపంచ రికార్డుల సాధనపై సిబ్బందికి సీఎం అభినందనలు
- ప్రజల భాగస్వామ్యంతోనే విజయమన్న ముఖ్యమంత్రి
- విశాఖలో 3 లక్షల మందికి పైగా యోగా సాధన
- క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పక్కాగా హాజరు లెక్కింపు

వివరాలు 2లో..

## అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం



- విశాఖలో జరుగుతున్న 'యోగాంధ్ర' కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్రసంగం
- యోగా ప్రాముఖ్యతను రుగ్వేదం చెప్పిందని.. మోదీ ప్రపంచానికి చాటారని వెల్లడి
- ప్రధాని మోదీ సమక్షంలో చంద్రబాబు కృషితో ప్రపంచ రికార్డు సాధిస్తామని వ్యాఖ్య
- సాగర తీరంలో 11వ యోగా దినోత్సవ వేడుకలకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు

వివరాలు 2లో..

# ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తే ఏడేండ్ల జైలు.. రూ. 10 లక్షల జరిమానా కూడా... తెలంగాణలోనూ కొత్త చట్టం...?

- మొదటి పేజీ తరువాయి

తప్పుడు వార్తలకు సంబంధించిన కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయనున్నారు. ప్రతి కోర్టుకు ఒక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను నియమిస్తారు. ఈ చర్యలు తప్పుడు సమాచారం వల్ల జరిగే నష్టాన్ని తగ్గించి, బాధ్యులను త్వరగా శిక్షించడానికి దోహద పడతాయని ప్రభుత్వం భావిస్తోంది. గత వారం ఈ బిల్లును కేబినెట్ ముందు ప్రవేశపెట్టారు. త్వరలోనే దీనికి చట్టబద్ధత లభించే అవకాశం ఉంది.

**రాష్ట్రంలోనూ అమలు చేస్తారా?**

సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న ఫేక్ ప్రచారానికి అడ్డుకట్ట వేస్తామని, ఇందుకోసం అవసరమైతే ప్రత్యేక చట్టం తీసుకువస్తామని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ గతంలో కామెంట్ చేశారు. కాంగ్రెస్ పాలనలో ఉన్న కర్ణాటక ప్రభుత్వం 'కర్ణాటక మిస్ఇన్ఫర్మేషన్ అండ్ ఫేక్ న్యూస్ యాక్ట్' అమల్లోకి తేనుంది. ఈ తరుణంలో రాష్ట్రంలోనూ ఈ తరహా చట్టం అమల్లోకి వస్తుందా..? అన్న చర్చ మొదలైంది. సోషల్ మీడియా వేదికగా రాష్ట్రంలో అడ్డగోలుగా ఫేక్ న్యూస్ వ్యాప్తి జరుగుతోంది.

మార్ఫింగ్ ఫొటోలు, బాడీ షేమింగ్ లు, తప్పుడు కథనాలను మసిపూసి మారేడు కాయ చేసే వ్యాప్తి చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఫేక్ న్యూస్, తప్పుడు పోస్టులపై ఇప్పటికే సైబర్ క్రైమ్ పోలీసులు కేసులు కూడా నమోదు చేశారు. ఒకానొక దశలో జీవోలనూ కూడా మార్ఫింగ్ చేయడం గమనార్హం. వీటన్నింటికీ కర్ణాటక తరహా చట్టం అమల్లోకి రావడమే ఏకై క పరిష్కారమనే వాదన బలంగా వినిపిస్తోంది.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం భారత్‌కు లభించిన గొప్ప గౌరవం

యోగా అనేది భారతీ యులకు దక్కిన అమూల్యమైన గౌరవమని, దీనిని ప్రపంచవ్యాప్తం చేసిన ఘనత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకే చెందుతుందని జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. విశాఖపట్నంలో శనివారం జరిగిన 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు. సూర్య భగవానునికి, యోగ విద్యను అందించిన ఆదియోగి పరమశివునికి, యోగశాస్త్ర రూపంలో మనకందించిన పతంజలి మహర్షికి వందనాలు తెలుపుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతీయ సనాతన ధర్మం యొక్క విశిష్టతను యోగా ద్వారా విశ్వవ్యాపితం చేసిన దార్శనికులు ప్రధాని నరేంద్ర మోదీ అని పవన్ కళ్యాణ్ కొనియాడారు. యోగా సాధకులు ఎంతటి దృఢచిత్తాన్ని కలిగి ఉంటారో, ఒత్తిడిని జయించి సంకల్ప సాధకులుగా ఎలా నిలబడతారో చెప్పడానికి ప్రధాని మోదీయే నిలువెత్తు ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం యావత్ భారత ప్రజలకు, భారతీయులందరికీ దక్కిన గౌరవంగా ఆయన అభివర్ణించారు. 2014లో ఐక్యరాజ్యసమితిలో ప్రధాని మోదీ యోగా దినోత్సవంపై తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు, దాదాపు 177 దేశాలు మద్దతు పలికాయని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. అంతర్జాతీయంగా ఇంతటి మద్దతు కూడగట్టడం వల్లే 2015 నుంచి యోగా దినోత్సవం అధికారికంగా ప్రారంభమైందని తెలిపారు. ఈ ఏడాది విశాఖపట్నం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలకు వేదిక కావడం సంతోషకరమని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషితో ఈ కార్యక్రమం ప్రపంచ రికార్డుకు వేదికగా నిలిచిందని పవన్ కళ్యాణ్ ప్రశంసించారు

"వన్ ఎర్త్, వన్ హెల్త్" అనే థీమ్‌ను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు
రామ్మోహన్ నాయుడు, ఆయుష్ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్, ఇతర కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. యోగా గొప్పదనాన్ని ఋగ్వేదంలోనే మన మహానుభావులు తెలియజేశారని, దానిని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైడ్రా అంటే కూల్చివేతలు జరిపే సంస్థ కాదు!

- మొదటి పేజీ తరువాయి

హైడ్రా అంటే కేవలం కూల్చివేతలు జరిపే సంస్థ కాదని, పర్యావరణ అనుకూలమైన నగరాభివృద్ధికి తోడ్పాటును అందించే ఒక వ్యవస్థగా ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. సుస్థిరమైన వ్యాపార వాతావరణానికి హైడ్రా దోహదం చేస్తుందనే విషయాన్ని అందరూ గ్రహిస్తున్నారని అన్నారు.
ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యూయర్స్, రిజిస్టర్డ్ వాల్యూయర్స్ ఫౌండేషన్, ఐఓవీ హైదరాబాద్ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'ట్రాన్స్‌ఫర్మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హైదరాబాద్ నగరంలో సొంత ఇంటిని సమకూర్చుకోవాలనే ప్రతి ఒక్కరి ఆకాంక్ష నెరవేరడంలో బ్యాంకులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు. గృహ రుణాలు మంజూరు చేసేటప్పుడు బ్యాంకర్లు అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆయన హితవు పలికారు. మోసపూరిత కార్యకలాపాలకు ఆస్కారం లేకుండా ప్రజల సొంతింటి కలను సాకారం చేయడంలో స్థిరాస్తి వ్యాపార సంస్థలతో పాటు, ఆర్థిక సహాయం అందించే సంస్థలు కూడా సమాన బాధ్యత వహించాలని రంగనాథ్ స్పష్టం చేశారు. కొన్ని సందర్భాల్లో ఒక సర్వే నంబర్‌ను చూపించి, వేరొక ప్రదేశంలో నిర్మాణాలు చేపడుతున్న మోసాల పట్ల బ్యాంకర్లు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ఆర్థిక సంస్థలు, పరిశ్రమలు, ప్రభుత్వ సంస్థలకు ఆస్తుల విలువలను నిర్ధారించే ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయత, కచ్చితత్వాన్ని కాపాడటంలో వాల్యుయేషన్ నిపుణుల పాత్ర ఎంతో కీలకమైందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థిరాస్తుల విలువలను అంచనా వేయడంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో

ప్రత్యక్షంగా పరిశీలించడం కూడా అంతే ముఖ్యమని రంగనాథ్ నొక్కి చెప్పారు. గొలుసుకట్టు చెరువులను పునరుద్ధరించడం ద్వారా హైదరాబాద్‌ను వరద ముప్పులేని నగరంగా తీర్చిదిద్దడమే హైడ్రా ప్రధాన లక్ష్యమని ఆయన వివరించారు. ఈ దిశగా, చెరువులు, నాలాలు, పార్కులు, రహదారులపై జరుగుతున్న ఆక్రమణలను నిరోధించి, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలను పరిరక్షించేందుకు హైడ్రా అధిక ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న వెయ్యికి పైగా చెరువులను పునరుద్ధరించి, పార్కులన్నింటినీ పచ్చదనంతో తీర్చిదిద్దినప్పుడు పర్యావరణ సమతుల్యతను సాధించగలమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇరాన్‌కు ఎదురుదెబ్బలు

- మొదటి పేజీ తరువాయి

కీలక ఇస్ఫాహాన్ అణుకేంద్రానికీ భారీగా నష్టం కలిగించింది. బాలిస్టిక్ క్షిపణులు తయారు చేసే కర్మాగారాలపై బాంబుల వర్షం కురిపించింది. కుజెస్థాన్ ప్రావిన్స్‌లో ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలనూ నాశనం చేసింది. ఇరాన్ కూడా డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసినా ఇజ్రాయెల్ సమర్థంగా అడ్డుకుంది. మరోవైపు యుద్ధానికి సంబంధించి ఐడీఎఫ్ కీలక ప్రకటన చేసింది. తాము సుదీర్ఘ యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించింది. అణుకేంద్రాలను, క్షిపణి మౌలిక సదుపాయాలను ధ్వంసం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని అధికారిక ప్రతినిధి ఎఫ్ఫీ డెఫ్రిన్ స్పష్టంచేశారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో ఐరోపా విదేశాంగమంత్రులు, ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీ మధ్య జరిగిన చర్చలు ఫలవంతం కాలేదు. దీంతో యుద్ధం అంత త్వరగా ముగియదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. అమెరికా యుద్ధంలో పాల్గొనడంపై రెండు వారాల తర్వాత నిర్ణయం తీసుకుంటానని ట్రంప్ ప్రకటించినా, అగ్రరాజ్యం బరిలోకి దిగితే యుద్ధం మరిన్ని ప్రాంతాలకు విస్తరిస్తుందన్న ఆందోళనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అరాగ్చీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్‌కు అండగా అమెరికా దిగితే అది అందరికీ చాలా ప్రమాదకరమని అన్నారు. ఇప్పటివరకు 430 మంది చనిపోయారని, 3,500 మందికి గాయాలయ్యాయని ఇరాన్ శనివారం తెలిపింది. టెహ్రాన్ దాడుల్లో 25 మంది మృతి చెందారని, 2,517 మంది క్షతగాత్రులయ్యారని ఇజ్రాయెల్ పేర్కొంది.

**ఫలించని దౌత్యం**

ఇరాన్ అమెరికా మధ్య అణుచర్చలు తిరిగి ప్రారంభించడానికి ఐరోపా నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. బ్రిటన్, ఐరోపా యూనియన్, జర్మనీ, ఫ్రాన్స్‌లకు చెందిన విదేశాంగమంత్రులు శుక్రవారం జెనీవాలో ఇరాన్ విదేశాంగమంత్రి అబ్బాస్ అరాగ్చీతో 3గంటలకు పైగా సమావేశమయ్యారు. అమెరికాతో అణుచర్చలను తిరిగి ప్రారంభించాలని మాత్రమే ఇరాన్‌కు ఐరోపా నేతలు సూచించారు. అనంతరం అరాగ్చీ ఒక ప్రకటన విడుదల చేస్తూ.. ఇజ్రాయెల్ దూకుడు ఆపితేనే అమెరికాతో చర్చల అంశాన్ని ఇరాన్ పరిశీలిస్తుందని తెలిపారు.

**'ఖుద్స్ ఫోర్స్' దళపతుల హతం**

ముందు నుంచి ఇరాన్ సైనికాధికారులను లక్ష్యంగా చేసుకుంటున్న ఇజ్రాయెల్ శనివారం కీలక కమాండర్లను హతమార్చింది. ఇరాన్‌లోని కూమ్ నగరంలో ఓ అపార్టుమెంటుపై దాడి చేసి ఐఆర్‌జీసీ సీనియర్ కమాండర్ సయీద్ ఇజాదీని మట్టుపెట్టింది. ఈ విషయాన్ని. ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ శనివారం ప్రకటించారు. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబరు 7న హమాస్ చేసిన ఉగ్రదాడికి ఇజాదీయే ఆర్థిక, ఆయుధ సాయం చేశారని మంత్రి పేర్కొన్నారు. ఐఆర్‌జీసీలో శక్తిమంతమైన 'ఖుద్స్ ఫోర్స్'లో పాలస్తీనా విభాగానికి ఇజాదీ అధిపతి. పశ్చిమ ఇరాన్‌లో చేసిన డ్రోన్ దాడిలో 'ఖుద్స్ ఫోర్స్'కే చెందిన ఆయుధాల సరఫరా విభాగం కమాండర్ బెహ్నామ్ షహర్యారిని కూడా ఐడీఎఫ్ హతమార్చింది. హమాస్, హెజ్‌బొల్లా, హూతీ సంస్థలకు ఆయుధాల సరఫరాలో షహర్యారి ప్రధాన పాత్ర పోషించినట్లు తెలిపింది. ఐఆర్‌జీసీ ఎయిర్‌ఫోర్స్ కీలక కమాండర్‌నూ మట్టుబెట్టినట్లు చెప్పింది.

**ఖమేనీ వారసులుగా ముగ్గురు**

ఇరాన్ సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీ తన వారసులుగా ముగ్గురిని ఎంపిక చేసినట్లు న్యూయార్క్‌టైమ్స్ ఓ కథనం ప్రచురించింది. ఐఆర్‌జీసీలోని కీలక పదవులకు నియమించాల్సిన కమాండర్ల పేర్లను కూడా ఖమేనీ ప్రకటించినట్లు పేర్కొంది. ఇస్ఫాహాన్ అణుకేంద్రంపై ఇజ్రాయెల్ దాడి చేసిందని ఇరాన్ పేర్కొంది. అయితే ఈ దాడిలో హానికారక వాయువులేవీ లీక్ కాలేదని పేర్కొంది. అంతర్జాతీయ అణు ఇంధన శక్తి సంస్థ (ఐఏఈఏ) కూడా దాడిని ధ్రువీకరించింది.

**ఇరాన్ లక్ష్యమని చెప్పేందుకు ఆధారాల్లేవు: పుతిన్**

అణ్వాయుధాల తయారీకి ఇరాన్ సన్నాహాలు చేస్తోందని చెప్పేందుకు ఎటువంటి ఆధారాలు లేవని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే ఇజ్రాయెల్‌కు పలుమార్లు స్పష్టం చేసిందని ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. శాంతియుత అణు కార్యక్రమాన్ని అభివృద్ధి చేసుకునే హక్కు ఇరాన్‌కు ఉందని అన్నారు. ఈ విషయంలో ఆ దేశానికి మద్దతు ఇవ్వడానికి రష్యా సిద్ధంగా ఉంటుందని అన్నారు.

**యుద్ధం ఆపండని ఇజ్రాయెల్‌కు చెప్పలేను: ట్రంప్**

ఇజ్రాయెల్ విజయపథంలో ఉందని, ఇప్పుడు ఆ దేశాన్ని యుద్ధం ఆపమని తాను చెప్పలేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. "ఇజ్రాయెల్ అద్భుతంగా రాణిస్తోంది. ఇరాన్ అంతగా ప్రభావం చూపడం లేదు. ఇప్పుడు యుద్ధాన్ని ఆపడం కష్టమే" అని చెప్పారు. ఐరోపా నేతలు జరుపుతున్న చర్చలు కూడా ఫలవంతం కావని అన్నారు. వారు ఇరాన్‌కు ఎలాంటి సాయం చేయలేరని తెలిపారు. "ఐరోపాతో ఇరాన్ మాట్లాడాలని అనుకోవడం లేదు. మాతో మాట్లాడాలనుకుంటున్నారు. ఈ విషయంలో ఐరోపా ఏ రకంగానూ సాయం చేయలేదు. నేను శాంతి దూతను. కొన్ని పరిస్థితుల్లో శాంతిదూత కూడా కఠినంగా ఉండాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయడం లేదని ఇటీవల సెనెట్ ముందు నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబార్డ్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తప్పుబట్టారు. ఇరాన్‌పై గబార్డ్ అంచనా తప్పు అని పేర్కొన్నారు. దీనిపై గబార్డ్ కూడా స్పందించారు. తన వ్యాఖ్యలను మీడియా వక్రీకరించిందని అన్నారు. వారాల వ్యవధిలో ఇరాన్‌కు అణ్వాయుధాలు తయారు చేసే సత్తా ఉందని అన్నారు.

## యోగా డే ఘన విజయంపై సీఎం చంద్రబాబు సమీక్ష.. అధికారులకు అభినందనలు

రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్యంగా విశాఖపట్నంతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో యోగా దినోత్సవం జరిగిన తీరుపై ఈ సమావేశంలో చర్చించారు.
యోగా దినోత్సవం ఇంతటి ఘన విజయం సాధించడం పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల సహకారం, వారి క్రియాశీల భాగస్వామ్యం, అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇలాంటి ఒక మంచి కార్యక్రమంలో ఇది గొప్ప ముందడుగు అని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడంలోనూ, పలు ప్రపంచ రికార్డులు సాధించడంలోనూ కీలక పాత్ర పోషించిన మంత్రులు, శాసనసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులను సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఎంతో బాధ్యతాయుతంగా వ్యవహరించి కార్యక్రమాలను విజయవంతం చేసిన తీరును ఆయన ప్రశంసించారు. యోగా దినోత్సవం రోజున అర్ధరాత్రి 2 గంటల నుంచే ప్రజలు కార్యక్రమ స్థలాలకు తరలిరావడం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా విశాఖపట్నంలో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో 3 లక్షల మందికి పైగా ప్రజలు ఉత్సాహంగా యోగా సాధనలో పాల్గొనడంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారి సంఖ్యను కచ్చితంగా లెక్కించేందుకు ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ స్కానింగ్ విధానం అద్భుతమైన ఫలితాలను ఇచ్చిందని మంత్రులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో హాజరు లెక్కింపు పక్కాగా జరిగిందని వారు తెలిపారు.

## ప్రధాని మోదీకి గిన్నిస్ కానుకగా 'యోగాంధ్ర' కార్యక్రమం

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విశాఖపట్నంలో జరిగిన యోగాంధ్ర కార్యక్రమం విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్షలను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేరుస్తున్నారని, దానికి కృతజ్ఞతగా ఆయనకు ఒక గిన్నిస్ రికార్డును కానుకగా అందించాలనే సదుద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు లోకేశ్ తెలిపారు. "మేము ఊహించిన దానికంటే ఎక్కువ మంది ప్రజలు యోగాంధ్ర కార్యక్రమానికి తరలివచ్చారు. ప్రజలలో వెల్లివిరిసిన చైతన్యం కారణంగానే యోగాంధ్ర ఇంతటి ఘన విజయం సాధించింది. ప్రధానమంత్రి ఇచ్చిన పిలుపునకు స్పందించి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో ముగియడానికి పటిష్టమైన ఏర్పాట్లే కారణమని ఆయన అన్నారు. "ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు నాపై మరింత బాధ్యతను పెంచాయి. యోగాంధ్ర కార్యక్రమం కేవలం ఒక ఈవెంట్ కాదు. ఇది యావత్ ఆంధ్రుల విజయం" అని లోకేశ్ తెలిపారు.
రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల గురించి మాట్లాడుతూ... "పరిపాలన సౌలభ్యం కోసమే అమరావతిని రాజధానిగా ఏర్పాటు చేశాం. అయితే, అభివృద్ధిని అన్ని ప్రాంతాలకూ వికేంద్రీకరిస్తాం" అని లోకేశ్ స్పష్టం చేశారు. "విశాఖపట్నం నగరాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యున్నతమైన ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలన్నది మా సంకల్పం. దీని ద్వారా విశాఖలో ఐదు లక్షల ఐటీ ఉద్యోగాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం," అని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

# గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుప ట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించ డమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న 'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు. మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు. రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

## పాకిస్థాన్ గొంతు ఎండాల్సిందే: సింధూ జలాల ఒప్పందంపై అమిత్ షా కీలక వ్యాఖ్యలు

సింధూ నదీ జలాల ఒప్పందాన్ని పునఃప్రారంభించే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఈ ఒప్పందంలోని నిబంధనలను పాకిస్థాన్ ఉల్లంఘించిందని, ఇన్నాళ్లూ అన్యాయంగా నీటిని పొందిందని, ఇకపై ఆ దేశం నీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో అమిత్ షా మాట్లాడుతూ, "అంతర్జాతీయ ఒప్పందాలను ఏకపక్షంగా రద్దు చేయలేము, కానీ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేసే హక్కు భారతదేశానికి ఉంది. మేం అదే చేశాం" అని అన్నారు. ఈ ఒప్పందం పీఠికలో రెండు దేశాలు శాంతి, పురోగతి సాధించాలనే అంశం ఉందని, అయితే ఒకసారి దాన్ని ఉల్లంఘించిన తర్వాత రక్షించడానికి ఏమీ మిగలదని ఆయన స్పష్టం చేశారు. భారతదేశానికి హక్కుగా దక్కిన నీటిని సంపూర్ణంగా వినియోగించుకుంటామని, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక కెనాల్ నిర్మించి పాకిస్థాన్‌కు వెళ్లే జలాలను రాజస్థాన్‌కు మళ్లిస్తామని ఆయన వివరించారు. "ఇంతకాలం పాకిస్థాన్ అన్యాయంగా నీటిని పొందింది. ఇకపై ఆ దేశం గొంతు ఎండిపోవాల్సిందే" అంటూ అమిత్ షా వ్యాఖ్యానించారు.

**పాకిస్థాన్‌పై తీవ్ర ప్రభావం**

1960వ దశకంలో భారత్, పాకిస్థాన్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. అయితే, పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటన తర్వాత ఈ ఒప్పందం అమలును భారత్ నిలిపివేసింది. ఈ నిర్ణయం పాకిస్థాన్‌కు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఆ దేశ నీటి సరఫరా వ్యవస్థ ప్రధానంగా సింధూ జలాలపైనే ఆధారపడి ఉంది. వ్యవసాయానికి వినియోగించే నీటిలో దాదాపు 80 శాతం ఈ ఒప్పందం ద్వారానే లభిస్తోంది. పాకిస్థాన్ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో 25 శాతం ఈ నదీ జలాల కారణంగానే వస్తుందంటే, భారత తాజా నిర్ణయం భవిష్యత్తులో ఆ దేశంపై ఎంతటి ప్రభావాన్ని చూపనుందో అర్థం చేసుకోవచ్చు.

# బ్రెజిల్ లో ఘోరం... హాట్ ఎయిర్ బెలూన్ మంటల్లో చిక్కుకుని 8 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

ఈ దుర్ఘటన సంభవించింది. మొత్తం 21 మంది ప్రయాణికులతో గాల్లోకి ఎగిరిన ఈ టూరిజం బెలూన్‌లో మార్గమధ్యంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయని రాష్ట్ర అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. మంటలు అంటుకున్న కొద్దిసేపటికే బెలూన్ నియంత్రణ కోల్పోయి వేగంగా భూమిపై కూలిపోయిందని వారు వివరించారు.
ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అధికారులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో 8 మంది అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన 13 మందిని హుటాహుటిన సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు అగ్నిమాపక శాఖ పేర్కొంది. స్థానిక, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించినట్లు వారు తెలిపారు. పర్యాటక విహారయాత్రలో జరిగిన ఈ దుర్ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

# రైతుభరోసా జమ చేయకుంటే.. ఓఆర్ఆర్‌ను దిగ్బంధిస్తాం

- మొదటి పేజీ తరువాయి

అదేపని చేస్తారేమో. ఎన్ని కేసులు పెట్టినా, నిర్బంధాలు, అక్రమ అరెస్టులు చేసినా.. రైతులు, ప్రజల పక్షాన పోరాటం చేస్తాం. కోర్టులు మొట్టికాయలు వేసినా ప్రభుత్వం తీరు మారడం లేదు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాలతో పోటీ పడి ఫార్ములా–ఈ రేస్ పోటీలు నిర్వహిస్తే మాజీ మంత్రి కేటీఆర్‌పై కేసు పెట్టారు. ఎవరూ ఇష్టపడని అందాల పోటీలు నిర్వహించి పరువు తీశారు. సీఎం అనుచరులు ఇద్దరు మిస్ ఇంగ్లాండ్‌తో అనుచితంగా వ్యవహరించారు. ఇందుకు ముగ్గురు అధికారులతో కమిటీ వేయడమే నిదర్శనం' అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు '2028లో రప్పా రప్పా 3.0 లోడింగ్' అంటూ ప్రదర్శించిన ఫ్లెక్సీలు చర్చనీయాంశమయ్యాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సునీతాలక్ష్మారెడ్డి, చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాణిక్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సాగర తీరంలో అపూర్వ ఘట్టం.. 'యోగాంధ్ర' గిన్నిస్ రికార్డు కైవసం

ఏపీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'యోగాంధ్ర-2025' కార్యక్రమం సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పింది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖపట్నం వేదికగా నిర్వహించిన ఈ బృహత్ యోగా ప్రదర్శన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. ఈ అపూర్వ కార్యక్రమంలో మూడు లక్షలకు పైగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. విశాఖ నగరంలోని సుందరమైన రామకృష్ణ బీచ్ నుంచి భీమిలి వరకు విస్తరించిన సుదీర్ఘ మార్గంలో లక్షలాది మంది ప్రజలు ఏకకాలంలో వివిధ యోగాసనాలు వేశారు. క్రమశిక్షణతో, సమన్వయంతో సాగిన ఈ యోగా ప్రదర్శన చూపరులను అబ్బురపరిచింది. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు ఒకే చోట, ఒకే సమయంలో యోగా చేయడం ద్వారా గతంలో గుజరాత్‌లోని సూరత్‌లో నమోదైన రికార్డును 'యోగాంధ్ర-2025' అధిగమించడం విశేషం. ఈ భారీ జనసమీకరణతో గతంలో సూరత్‌లో 1,47,952 మందితో నెలకొల్పిన యోగా రికార్డును విశాఖ అధిగమించింది. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ గిన్నిస్ రికార్డు సాధించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కీర్తి ప్రతిష్ఠలు అంతర్జాతీయ వేదికపై మరోసారి ఇనుమడించాయి. విశాఖ సాగర తీరం ఈ చారిత్రక ఘట్టానికి సాక్ష్యంగా నిలిచింది.

## మానసిక ప్రశాంతతకు.. దివ్య ఔషధం యోగా

- ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి
- లకారం ట్యాంక్ బండ్ వద్ద యోగా దినోత్సవానికి హాజరు
- స్వయంగా యోగాసనాలు వేసి.. ఉత్సాహపరిచిన ఎంపీ



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** మానసిక ప్రశాంతతకు, శారీరక ఉల్లాసానికి, మంచి ఆరోగ్యానికి యోగా.. దివ్య ఔషధం మాదిరిగా పనిచేస్తుందని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. శనివారం ఉదయం 6:30 గంటలకు ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరయ్యారు. స్వయంగా యోగా ఆసనాలు వేసి అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. యోగా అనేది ఆరోగ్యానికి ఒక క్రమశిక్షణాయుతమైన దినచర్య అని అన్నారు. మన దేశంలో ఆరంభమై..ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని తెలిపారు. మహిళలు సైతం ప్రత్యేక శ్రద్ధతో యోగా తరగతులు నిర్వహిస్తుండడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో యోగా క్లాసుల నిర్వాహకులు శ్రీలత, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మహిళా నాయకురాలు చల్లా ప్రతిభారెడ్డి, కార్పొరేటర్లు, టీపీసీ మెంబర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వడియారం ప్రభుత్వ పాఠశాలలో యోగా దినోత్సవం.





**జూన్ 21 ( సీ కే న్యూస్) చేగుంట:** చేగుంట మండలంలోని వడియారం ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ఉదయం బాలబాలికల పాఠశాలకు చేరుకొని వివిధ యోగాసనాలు చేశారు.

ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ మనము ఆరోగ్యంగా ఉండడానికి.. మానసిక ఉల్లాసానికి... యోగాసనాలు తోడ్పడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బూర్గంపహడ్ తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ దాడి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,** బూర్గంపాడు తాసిల్దార్ కార్యాలయంలో టైపిస్ట్ కంప్యూటర్ ఆపరేటర్ సిహెచ్ నవక్రాంత్ రేషన్ కార్డ్ అప్లోడ్ చేసి ప్రాసెస్ చేయడానికి 4 వేలు లంచం డిమాండ్ చేసాడు దీంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. శనివారం రూ" 2500 నవక్రాంత్ తీసుకుంటుండగా ఎసిబి డిఎస్పి వై రమేష్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.


## భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం.






**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 21,** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా యోగ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ ఒత్తిడిని జయించడాని కి, సానుకూల దృక్పథాన్ని కొనసాగించడానికి యోగా ఒక సాధనంగా ఉపయోగపడుతుందని, యోగా చేయడం వల్ల చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు ఆరోగ్యరిత్యా మరియు మానసికంగా ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా ఉండొచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కైలాష్ మోహన్, డాక్టర్ సంతోష్, డాక్టర్ జగదీష్ మరియు స్టాఫ్ నర్సులు ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు మరియు ఆయుష్ సిబ్బంది పాల్గొని యోగ అభ్యసనాలు చేశారు.

## చిట్ ఫండ్ బాధితుల ఒత్తిడి తట్టుకోలేక యువకుడి ఆత్మహత్య.







**చిట్ ఫండ్ ఎత్తివేయడంతో ఆర్థిక ఒత్తిడితో ఉరివేసుకున్న శ్రీనివాస్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,** భద్రాచలం పట్టణంలోని రిక్షా కాలనికి చెందిన శ్రీనివాస్ (28) అనే యువకుడు తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన శనివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం, గతంలో శ్రీనివాస్ భద్రాచలంలోని కనకదుర్గ చిట్ ఫండ్ సంస్థలో పనిచేసేవాడు.



అయితే చిట్ ఫండ్ నిర్వాహకులు సంస్థను ఎత్తి వేయడంతో చిట్టీలు వేసిన కస్టమర్లు శ్రీనివాస్‌ను సంప్రదిస్తూ తమ డబ్బులు ఇప్పించాలని, నువ్వైనా మాకు డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి తీసుకొస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ఆర్థిక ఒత్తిడిని తట్టుకోలేకపోయిన శ్రీనివాస్ తీవ్ర మనస్తాపానికి గురై ఉరివేసుకున్నట్టు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటన తో రిక్షా కాలనీ లో విషాదం నెలకొన్నది. శ్రీనివాస్ మరణ వాంగులలో పూర్తిగా వివరాలు తెలియజేశారు.

## ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంతెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ పాఠశాలలో మరియు నాగారం గ్రామం లో గల జయశంకర్ సార్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి మాట్లాడుతూ జయశంకర్ సార్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చడమే జీవిత లక్ష్యంగా పనిచేసే తెలంగాణ ఉద్యమ నిర్మాణంలో క్రియాశీలకంగా పని చేసి తెలంగాణ సాధించిన ఘనత ప్రొఫెసర్ జయశంకర్ సార్ కి దక్కుతుందని, అందుకే తెలంగాణకు నిజమైన తెలంగాణ జాతిపిత ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవ అధ్యక్షుడు కళ్లెం లక్ష్మారెడ్డి,అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య,బత్తిని సహదేవ్ గౌడ్, బత్తిని రవీందర్ గౌడ్, చిలుగూరి సత్తిరెడ్డి,మల్లం వెంకటేశం, కదిరేని స్వామి,సీలోజు శ్రీరాములు,బంధారపు లింగస్వామి,దంతూరి సత్తయ్య, ఎక్కలదేవి శ్రీనివాస్, కన్నె కంటి శ్రీనివాస్ చారి,కొండూరు సత్తయ్య,ఎడవల్లి అనిల్ కుమార్, ఎదురు గట్ల పెద్ద యాదగిరి, రాములు,ఈతాప రాములు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం స్పెషల్ సబ్ జైలు నందు యోగా దినోత్సవం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,** జైళ్ళ శాఖ డిజి డాక్టర్ సౌమ్య మిశ్రా ఆదేశాల మేరకు స్పెషల్ సబ్ జైల్ భద్రాచలం నందు ముద్దాయిల కు ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో టీచర్ మొహమ్మద్ రఫీ గ సూచన మేరకు వాలంటీర్ సానికొమ్ము శంకర్ రెడ్డిచే గత 12 రోజులుగా యోగా తరగతులు నిర్వహించారు. అంతర్జాతీయ యోగ దినోత్సవ సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ టీచర్స్ అయిన శ్రీరామ్ శ్రీనివాస్, మహమ్మద్ రఫీ మరియు వాలంటీర్ సానికొమ్ము శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ముద్దాయిల తో యోగా దినోత్సవం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో జైలు పర్యవేక్షణాధికారి జిడుగు ఉపేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 112 సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో యోగ డే.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, జూన్ 21,** అంతర్జాతీయ 11వ యోగ దినోత్సవం పురస్కరించుకొని సీఆర్పీఎఫ్ 112 బెటాలియన్ ఆధ్వర్యంలో ఘనంగా యోగా డే వేడుకల ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతి యువకులతో పాటు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ దీపక్ కుమార్ మాట్లాడుతూ భారతీయ ప్రాచీన సంపద యోగాసనమని అన్నారు. మానసిక ఒత్తిడి జయించటం తో పాటు శారీరక బలాన్ని కూడా యోగా అందిస్తుందని అన్నారు. యోగా ద్వారా మనల్ని మనం నియంత్రించుకోవడంతో పాటు మన చుట్టూ ఉన్న సమాజానికి ఏ విధంగా ఉపయోగపడతామో అధ్యయనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. యోగ యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రపంచ దేశాలే యోగాన్ని గుర్తించాయని విద్యార్థి దశ నుండి వృద్ధాప్యం వరకు ప్రతి ఒక్కరు యోగాసనాలు వేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ సిబ్బంది స్థానిక పౌరులు యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాకిటి నిషికా రెడ్డిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 21.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మాజీ జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి మనమరాలు వాకిటి నిషికారెడ్డి మొదటి జన్మదిన వేడుకలు నారపల్లి సిబిఎస్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మాజీ వైసిపి కుంభం వెంకట్ పాపి రెడ్డి, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య తుమ్మల యుగంధర్ రెడ్డి,మాజీ మత్స్య గిరి గుట్ట చైర్మన్ కేసిరెడ్డి దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కందాల రామకృష్ణ రెడ్డి, బద్దం సంజీవరెడ్డి, బత్తిని లింగయ్య, సహదేవ్ గౌడ్, చెరుకు శివయ్య, గుండు దానయ్య, గంగాపురం సతీష్ గౌడ్,వేలిమినేటి సురేష్,కాసుల వెంకన్న, బుర్ర నరసింహ,సుక్క ముత్యాలు, పులి పలుపుల రాములు, ఎస్.కె రసూల్, మరియు మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక
ఆదివారం | తెలంగాణ
22 జూన్2025
cknews7484@gmail.com

Follow:
@cknews

# అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తా....




- గత ప్రభుత్వం బొమ్మ ఇల్లు చూపించి మాయ మాటలు చెప్పి రెండుసార్లు అధికారంలోనికి వచ్చింది....
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత బోధన మరియు బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరిస్తాం....
- పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న వారిని అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దు..
- పినపాక నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 225 కోట్లు....
- 110 కోట్ల రూపాయలతో ఆళ్లపల్లి నుండి అని శెట్టిపల్లి రహదారుల నిర్మాణం.
- పినపాక నియోజకవర్గ పర్యటనలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పినపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,**అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు ఇచ్చిన తర్వాతనే మళ్లీ ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం పినపాక నియోజకవర్గం పర్యటనలో భాగంగా ఆళ్లపల్లి గుండాల మండలాల్లో మంత్రి విస్తృతంగా పర్యటించి పలు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐటిడిఏ పిఓ రాహుల్ తో కలిసి పంపిణీ చేశారు. ఈ పర్యటనలో భాగంగా గుండాల మండలం జగ్గు తండా గ్రామం నుండి లక్ష్మీదేవి పల్లి వరకు రెండు కోట్ల 50 లక్షల రూపాయల తో నిర్మించిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఆళ్లపల్లి మండలం ఆళ్లపల్లిలో నూతనంగా మూడు కోట్ల 35 లక్షల రూపాయలతో నిర్మించిన కస్తూరిబా గిరిజన బాలికల పాఠశాల వసతి గృహం 82 లక్షల రూపాయల తో నిర్మించిన ప్రహరీ గోడను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆళ్లపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులైన బత్తిని శ్రీలత శ్రీధర్ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 227 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గుండాల మండలం మామ కన్ను గ్రామంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 20 లక్షల నిర్మాణ వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. గుండాల మండలం లింగగూడెం గ్రామం లో చీమల గూడెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఇప్పల గుంపు వరకు కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుండాల మండలంలో చిన్న ముత్తయ్య మల్లయ్య ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి గుండాల మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు 16 మందికి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించిందని, పేద తల్లిదండ్రులకు వారి పిల్లలను చదివించాలని కోరిక ఉన్నప్పటికీ చదివించుకోలేని దుస్థితి గత ప్రభుత్వం కల్పించిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిన తర్వాత అత్యాధునిక సదుపాయాలతో పేదవాడి పిల్లల భవిష్యత్తు ఆశయాలు నెరవేర్చే విధంగా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని మంత్రి అన్నారు. బోధన బోధనేతర సిబ్బంది తక్కువ వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని తమ దృష్టికి వచ్చింది అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడిన తర్వాత కచ్చితంగా వారి యొక్క సమస్యలను నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. గత సంవత్సరంలో పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించేందుకు కృషిచేసిన ఆళ్లపల్లి కస్తూరిబా గిరిజన వసతి గృహ పాఠశాల సిబ్బందిని మంత్రి అభినందించారు. సిబ్బందికి కావలసిన అన్ని సౌకర్యాలు ప్రభుత్వం చూసుకుంటుందని, పేద విద్యార్థులు వారి భవిష్యత్ ఆశయాలను సాధించే విధంగా విద్య నేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించవలసిందిగా అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గత ప్రభుత్వం పేదోడి కష్టాలను పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూనే, గత ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాలను కొనసాగిస్తూ, ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, పేదవారికి మెరుగైన వైద్య సహాయం కోసం 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ అమలు, పేద విద్యార్థుల సంక్షేమానికి 40 శాతం మిస్ చార్జీల పెంపు విద్యార్థుల కాస్మోటిక్ ఛార్జీలు 200 శాతం పెంచింది ఈ ఇందిరమ్మ ప్రభుత్వమే అని మంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా ఈ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టామన్నారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర చెల్లిస్తూనే సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ ఇచ్చిన ఘనత ఈ ఇందిరమ్మ ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 17 వేల కోట్ల రైతు రుణమాఫీ చేస్తే ఈ ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 10 నెలల్లో 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. రైతుబంధు ద్వారా గత ప్రభుత్వం ఎకరానికి రెండు పంటలకు పదివేల రూపాయలు ఇస్తే ఈ ప్రభుత్వం 12000 రైతు భరోసా ఇస్తుందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో బొమ్మ ఇళ్లను చూపించి ప్రజలకు మాయమాటలు చెప్పి రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, పేదల సొంతింటి కలను నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇండ్లకు ప్రతి ఇంటికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఇస్తుందన్నారు. పినపాక నియోజకవర్గం లో 4,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయగా వాటికై 225 కోట్ల రూపాయలను కేటాయించామన్నారు. ఇంకా మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చేసిన తర్వాతనే ఓట్లు అడగటానికి వస్తామన్నారు. ఆడబిడ్డ లేదా ఏ పేదవాడు ఇల్లు రాలేదని అసంతృప్తి చందనవసరం లేదని అర్హులైన ప్రతి పేదవాడికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఇది ఆరంభం మాత్రమే అని మంత్రి తెలిపారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా ఆళ్లపల్లి నుండి అనిశెట్టిపల్లి వరకు 36 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి 110 కోట్ల నిర్మాణ వ్యయంతో వచ్చే నెలలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. రేగళ్ల నుండి మర్కోడు డబుల్ రోడ్డు నిర్మాణం ఆళ్ల పల్లి మండలం నుండి కొత్త వెంకటాపురం " త్రీ"ఫేస్ కరెంటు లైన్ లో మంజూరు చేపడతామన్నారు. ఆళ్లపల్లి కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తులు వచ్చినందున అధికారులు ఈ ప్రాంతంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారో చూసి 100 మంది కంటే ఎక్కువ విద్యార్థులు ఉంటే వెంటనే కాలేజీ స్థాపనకు చర్యలు చేపట్టవలసిందిగా కలెక్టర్ ను ఆదేశించారు. గిరిజన ప్రాంతంలో తరతరాల నుండి పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గిరిజనులు గిరిజనేతరులను అటవీ శాఖ అధికారులు ఇతర అధికారులు ఇబ్బంది పెట్టవద్దని మంత్రి ఆదేశించారు. పేదల కష్టం తీర్చడానికి ఏర్పడిన ఈ ప్రభుత్వంలో ఎంతో కాలం నుండి సాగు చేస్తున్న వారికి ఇటువంటి ఇబ్బందులు కలగా చేయవద్దని ఏదైనా సమస్యలు ఉంటే కలెక్టర్ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తారని మంత్రి తెలియజేశారు.

## యోగాసనాల శిక్షణలో పలువురు విద్యార్థిని విద్యార్థులు

- న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు
- సాధనతో సంపూర్ణ ఆరోగ్యం.... న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ శిక్షకుడు అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ)





**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 21**:సాధన తోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ శిక్షకుడు అహ్మద్ ఖాన్ తన వద్ద శిక్షణ పొందుతున్న కుంగ్ ఫు విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని పట్టణంలోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీలో యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కుంపు విద్యార్థిని విద్యార్థులు యోగాసనాల సాధన చేస్తూ, మానసిక స్థైర్యం పొందడానికి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా శిక్షకుడు అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ యోగాసనాల ద్వారా శారీరక గట్టితనంతో పాటు, ధ్యానం ద్వారా మానసిక బలం చేకూరి విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు, చదువుల్లో కూడా ముందంజలో ఉంటారని, పోటీ పరీక్షలను తట్టుకొని నిలబడి విజయం సాధించడంలో ముందుంటారని పేర్కొంటూ, సాధన చేయడం ద్వారా మంచి మనుషులుగా మారి సమాజ హితాన్ని కోరుకునే వారమవుతామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదివాసి మహిళలపై దాడి చేస్తే ప్రతిఘటిస్తాం.

- ఆదివాసి మహిళ ల పై దాడి చేసిన ఫారెస్ట్.
- అధికారుల పై నిర్భయ చట్టం నమోదు చేయాలి.
- ఆదివాసి భూముల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,**బూర్గంపాడు మండలం ఇరవైండి గ్రామపంచాయతీ పరిధిలో నివసిస్తున్న ఆదివాసి భూములపైన ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యం గా ఆక్రమించే ప్రక్రియ సరైంది కాదని ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి మహాజన సమితి ఆదివాసీ రాష్ట్ర మహిళా కన్వీనర్ కంగాల రమణ కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాల కేంద్రం కాలనీ వద్ద ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ఆదివాసీ పోడు వ్యవసాయం పైన ఫారెస్ట్ అధికారులు ఉద్దేశపూర్వకంగా దాడులు నిర్వహించి ఆదివాసులను పోడు భూముల నుంచి వెళ్లగొట్టి ప్రయత్నం చేస్తున్నారని ఈ ప్రక్రియను తీరంగ ఖండిస్తున్నామని వారు తెలిపారు పోడు వ్యవసాయం ఆదివాసుల హక్కుని ఆ హక్కుని ఎవరు కాలరాసిన చూస్తూ ఊరుకోబొమ్మని వారు అన్నారు బూర్గంపాడు మండలం ఇరవైండి గ్రామ పంచాయతీ పరిధిలో ఆదివాసి పోడు భూముల వద్ద ఫారెస్ట్ అధికారులు ఆదివాసులపై ముఖముడి దాడి చేశారని మహిళలని చూడకుండా అతి కిరాతకంగా వీధి రౌడీలుల ప్రవర్తించి ఆదివాసి మహిళల జాకెట్లు చింపి చీరలు లాగి సభ్య సమాజం తలదించుకునేలా చేశారని వారు మండిపడ్డారు గత ప్రభుత్వం కూడా ఇలాగే ప్రవర్తించిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా నిరంకుశత్వ పరిపాలన కొనసాగిస్తుందని ఆదివాసి మహిళల మాన ప్రాణాలకు రక్షణ లేకుండా క్రూరంగా వ్యవహరిస్తున్నారని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇటువంటి దారుణమైన సంఘటనలు సరైనవి కావని ప్రభుత్వం విచారణ జరిపించి ఎవరైతే ఆదివాసి మహిళలపై దౌర్జన్యంగా కొట్టి విచక్షణ రహితంగా వ్యవహరించా రో అటువంటి ఫారెస్ట్ అధికారులపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారిని వెంటనే సస్పెండ్ చేయాలని లేదంటే ఆదివాసి మహిళల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు ఆదివాసి పోడు భూముల పైకి ఫారెస్ట్ అధికారులను ఉసికొల్పొద్దని పోడు భూమి ఆదివాసుల హక్కుని పోడు భూములకు వెంటనే పట్టాలు మంజూరు చేసి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని వారు అన్నారు ఈ సంఘటనపై మంత్రి సీతక్క స్థానిక ఎమ్మెల్యేలు స్పందించి ఇటువంటి సంఘటన లు పునరావృతం కాకుండా చూడాలని వారు అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసి పోడు భూముల సమస్యను తక్షణమే పరిష్కరించాలని పట్టాలను మంజూరు చేసి ఇటువంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పాండురంగారావు శ్రీను మారప్ప వెంకటరాముడు దుర్గారావు అరుణ కుమారి రజిత అంజలి వీరభద్రమ్మ వెంకటమ్మ సమ్మక్క ఆదిలక్ష్మి పెనుబల్లి మంజుల తదితరులు పాల్గొన్నారు



## గాయత్రి స్కూల్ లో ఘనంగా యోగా దినోత్సవం.....



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 21.**వలిగొండ పట్టణంలో హైస్కూల్ నందు ఘనంగా ఇంటర్నేషనల్ యోగ నిర్వహించారు. ప్రిన్సిపాల్ అనురాధ మాట్లాడుతూ యోగా" అంటే సంస్కృత మూల పదమైన "యుజ్" నుండి వచ్చింది, దీని అర్థం "చేరడం", "జోడించడం" లేదా "ఏకం చేయడం". సాధారణంగా, యోగా అంటే మనస్సు, శరీరం మరియు ప్రకృతి మధ్య సమతుల్యతను సాధించడానికి చేసే వ్యాయామాలు అని చెప్పారు
ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సభ్యులు ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు

## ప్రైవేట్ చిట్టి కంపెనీల ఆగడాలను ఏజెన్సీ ఏరియా నుంచి తరిమికొట్టాలి.

- చట్టాలు ఉల్లంఘించి అధికారులను తప్పుదోవ పట్టించి అమాయకమైన ప్రజల్ని దోపిడీ చేస్తున్న ఈ ప్రవేట్ చిట్టి ఫండ్ భూతాన్ని తరిమికొట్టాలి.
- దన్నాన తరుణ్ కుమార్ హైకోర్టు న్యాయవాది.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 21,** భద్రాచలంలో కనకదుర్గ ఫైనాన్స్ కంపెనీ ఏజెంట్ శ్రీనివాస్ చనిపోవడం చాలా బాధాకరం మంచి వ్యక్తి ఈ యొక్క సమస్త మేనేజర్ రాము చేసిన అనేక అక్రమాల వల్ల ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకున్నాడు. తన యొక్క మరణ వాంగ్మూలం కూడా రాయడం జరిగింది దీని మీద అధికారులు కఠిన చర్యలు తీసుకొని కనకదుర్గ ఫైనాన్స్ మరియు మేనేజర్ రాముని తక్షణమే అరెస్ట్ చేయాలని దన్నాన తరుణ్ కుమార్ హైకోర్టు న్యాయవాది డిమాండ్ చేశారు.
ఏజెన్సీ ఏరియాలో చిట్ఫండ్స్ కంపెనీకి అనుమతి లేకుండా వరంగల్ లో ఈ యొక్క చిట్టి ఫైనాన్స్ సంస్థలని రిజిస్టర్ చేసుకొని అమాయక నిరుద్యోగ యువతని ఉద్యోగాలు పేరుతో ఈ యొక్క కంపెనీలు ఎరవేసుకొని వాళ్లతో చీటీ పాటలు కట్టించుకొని మేనేజర్ తాలూకా కావాల్సిన వాళ్ళకి చిట్టీలు ఇవ్వడం మిగతా వాళ్ళకి ఇబ్బంది గురి చేయడం . ఇలా అనేక సంఘటనను చూస్తూనే ఉన్నాం మనం భద్రాచలంలో కనకదుర్గ చిట్ ఫండ్స్ మరియు అక్షరా చిట్ఫండ్స్ గత ఆరు నెలల క్రితం తన యొక్క ఆఫీసులు అర్ధరాత్రి పూట ఎత్తేయడం జరిగింది. దీంట్లో పనిచేసే యువతుని బలి చేయడం జరుగుతుంది కావున అధికారులు స్పందించి దీనిమీద కఠిన చర్యలు తీసుకోవాలని భద్రాచల ప్రాంతంలో వాసులు కోరుకుంటున్నారు ఈ యొక్క సమస్త యజమానులు ఎక్కడైతే ఉన్నారో వాళ్ళందర్నీ భద్రాచలం తీసుకొచ్చి తగిన చర్య తీసుకోవాలి.

## కులం పేరుతో దూషించిన వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ కమిషన్ లో ఫిర్యాదు

- కులం పేరుతో దూషించారని ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించిన వానరాసి నర్సింలు
- మోత్కూల గూడ గ్రామ మాజీ సర్పంచి ఏలమ్మ కుమారుడు వానరాశి నర్సింలు

**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 21:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం మోత్కూల గూడ గ్రామ మాజీ సర్పంచ్ ఏలమ్మ కుమారుడు వానరాశి నర్సింలు తనను గ్రామానికి చెందిన జెట్ట శంకరయ్య, అతని కుమారుడు జెట్ట రవి, అతని అన్న కుమారుడు జెట్ట హరీష్ లు కులం పేరుతో దూషించారని హైదరాబాద్ నగరంలోని ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.







ఈ నెల 4న మోత్కూల గూడెం లో జరిగిన రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, అధికారుల, ప్రజా ప్రతినిధుల, గ్రామస్తుల సమక్షంలో బహిరంగ గా కులం పేరుతో దూషించి అవమానపరిచి, బెదిరించిన సంఘటనను కమిషన్ దృష్టికి తీసుకెళ్ళాడు.

తనకు జరిగిన అన్యాయం, అవమానం పై స్థానిక నందిగామ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు స్థానిక పోలీసులు అతని పై అతని కుమారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయలేదని కూడా కమిషన్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ ఎందుకు చేయలేదో అనే అంశం పై కమిషన్ చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

తనకు సంబంధం లేని జెట్ట శంకరయ్య గత 20 రోజుల నుండి అనేక రకాలుగా భయభ్రాంతులకు గురిచేస్తూ మళ్ళీ మళ్ళీ కులం పేరుతో అవమానిస్తూ వేదనకు గురిచేయడం అలాగే పోలీసులు కూడా చర్యలు తీసుకోకపోవడం పట్ల , కేసు నమోదు చేయకుండా న్యాయం చేయకుండా వేధిస్తున్న కారణంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ను ఆశ్రయించినట్లు బాధితుడు నర్సింలు వాపోతున్నాడు.

# పోడు వ్యవసాయం ఆదివాసీల హక్కు.

- పోడు ఉపాధి నుంచి ఆదివాసీలను దూరం చేయొద్దు.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,**
చుంచుపల్లి (పెనగడప) : అడవులనే నమ్ముకొని పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వలస ఆదివాసీల భూములను లాక్కొని వారికి ఉపాధి లేకుండా చేయొద్దని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా ప్రభుత్వాన్ని, అటవీశాఖ అధికారుల ను కోరారు. చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతి అటవీ ప్రాంతంలోని జగ్గారం, పాలవాగు, గడ్డిగుట్ట, జగ్గారం, మర్రిగూడెం ఆదివాసీ గూడేలను శనివారం అయన సందర్శించిన అనంతరం జగ్గారం గ్రామంలో అటవీశాఖ, ఆదివాసీ కుటుంబాలతో సమావేశమయ్యారు. ఈ సందర్బంగా సాబీర్ మాట్లాడుతూ దశాబ్దాల క్రితం బ్రతుకుదెరువుకోసం ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చిన ఆదివాసీ కుటుంబాలు పెనగడప శివారులో స్థిరనివాసాలు ఏర్పాటు చేసుకొని పోడు వ్యవసాయంపై జీవిస్తున్నారని, వీరికి అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు భూములపై హక్కులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై, జిల్లా అధికార యంత్రంగంపై ఉందన్నారు. చట్టం ప్రకారం ఒక్కో కుటుంబం తొమ్మిది ఎకరాలలోపే పోడు సాగుచేసుకొని జీవిస్తున్నారని, అటవీ శాఖా అధికారులు వీరిని పోడు నుంచి దూరం చేసే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. గతంలో వీరు సాగుచేసుకుంటున్న భూములను స్వాధీనం చేసుకోవడంతో మిగిలిని భూమిని నాలుగు గ్రామాలకు చెందిన 200 ఆదివాసీ కుటుంబాలు సాగుచేసుకొని జీవిస్తున్నారని, ఈ భూమిని సైతం లాక్కునే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. భూములలు లాక్కునే ప్రయత్నాలు మానుకొని స్వేచ్ఛగా వ్యవసాయం చేసుకునే వెసులుబాటు కల్పించాలని, పోడు పట్టాలు మంజూరు చేయాలనీ కోరారు. సమావేశంలో సిపిఐ నాయకులు నీడలా సుధాకర్, మన్నెం వెంకన్న, కట్టా ఉదయ్, తాజుద్దీన్, కుంచం శ్రీనివాసరావు, మూతి శ్రీనివాస్, దస్తగిరి, ఖాసీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలో రైతులకు కలుగుతున్న ఇబ్బందులను పరిష్కరించాలి.

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 21,**రైతులకు పంట రుణాల జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు డిసిసిబి అధికారులను కోరారు. ఖమ్మంలో శుక్రవారం సాయంత్రం జరిగిన 127వ మహాజన సభ సందర్భంగా హాజరైన కొత్వాల తో పాటు సొసైటీ అధ్యక్షులు జిల్లా సహకార అధికారి జి గంగాధర్, డిసిసిబి సిఈఓ ఎన్ వెంకట్ ఆదిత్య లను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 1/70 చట్టం కారణంగా భూమి సమస్యలు చాలా ఉన్నాయని, గతంలో తహసిల్దార్ ధ్రువీకరణ చేసిన పహాని ద్వారా ప్రతి సభ్యుని కి పంట రుణం ఇవ్వడం జరిగిందని అన్నారు. ధరణి వచ్చిన తర్వాత అనుభవదారుని పేరు లేకుండా పహానిలు వస్తున్నాయని అటువంటి రైతులకు పంట రుణాలు రెన్యువల్ చేయడం లేదని అన్నారు. దీనివలన సొసైటీలు ఇచ్చిన పంట రుణాలకు బ్యాంకు నుంచి తెచ్చిన పంట రుణాలకు వ్యత్యాసం పెరిగి సొసైటీలు నష్టపోయే ప్రమాదం ఉన్నందున డిసిసిబి నిర్ణయం తీసుకొని రెన్యువల్ చేయాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి జి గంగాధర్, డి సి సి బి సి ఈ ఓ ఎన్ వెంకట ఆదిత్య కొత్తగూడెం సొసైటీ అధ్యక్షులు మండే వీర హనుమంతరావు, మేడేపల్లి సొసైటీ అధ్యక్షులు సామినేని వెంకటేశ్వరరావు, కొనిజర్ల సొసైటీ అధ్యక్షులు చెరుకుమల్ల రవి, పాల్వంచ సొసైటీ సీఈవో జీ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్

**తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం షాద్ నగర్ చైర్మన్ పి.వెంకట్ రాంరెడ్డి**

**తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ కు ఘన నివాళి**



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 21:**తెలంగాణ తొలి ఉద్యమ స్ఫూర్తి స్వరాష్ట్ర ఉద్యమాన్ని ముందుండి నడిపించిన తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయ శంకర్ సార్ గారికి వర్ధంతి సందర్భంగా షాద్ నగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు ఈ సందర్భంగా వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ
తెలంగాణ సిద్ధాంత కర్త, తెలంగాణ స్వాప్నికుడు,
జీవితాంతం స్వరాష్ట్ర సాధన కోసం తపించి తన జీవితాన్ని తెలంగాణ సాధన కొరకు అంకితం చేసిన మహామనిషి , తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని ఆయన సేవలను కొనయాడారు
జయ శంకర్ సార్ ఆశయ సాధన లో భాగంగా తెలంగాణ ఉద్యమ కారుల కు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను నెరవేర్చాలి అని వెంకట్ రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు
ఈ కార్యక్రమంలో
తెలంగాణ ఉద్యమ కారులు వెంకట్రాం రెడ్డి, ఏ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ల యాదయ్య,జాంగారి రవి, దొడ్డి రవీందర్, శరత్ కృష్ణ,పద్మారం వెంకటేష్ యాదవ్,రవి కుమార్ గౌడ్, రావుఫ్ ,అశోక్ రెడ్డి,సురేష్, బీరప్ప,చంద్ర శేఖర్, సలీం, సునీల్ రెడ్డి, మల్లేష్, ఎల్లోజీ,కృష్ణ నాయక్,తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్నాం ఎమ్మెల్యే జారె.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 21,**అశ్వారావుపేట మండలంలోని జమ్మిగూడెం, మద్దికొండ, అచ్యుతాపురం, కొత్తనారం వారిగూడెం, మొద్దులగూడెం, నారంవారిగూడెం గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలల ప్రహరీ గోడలు, నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, రిటైనింగ్ వాల్ మొదలైన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు చేశారు అనంతరం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందించే నిధులను సమర్ధవంతంగా వినియోగించి గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.

అభివృద్ధి పనులు ప్రజలకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీ రాజ్ డీఈ శ్రీధర్ , ఏఈ అక్షిత , వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు మండల నాయకులు జూపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# యాచారం మండల కేంద్రంలో ఘనంగా యోగా దినోత్సవం

**బిజెపి రాష్ట్ర నాయకులు కొప్పు భాష...**



**యాచారం జూన్ 21 సి కే న్యూస్ :**యాచారం మండల కేంద్రంలో శనివారం 11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని యాచారం మండల కేంద్రం లో బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో గురువు కొండాపురం వెంకటేష్ , నాయకులు కార్యకర్తలకు యోగసనాలు నేర్పించి యోగ ప్రాముఖ్యత గురించి తెలియచేసారు, ఇట్టి కార్యక్రమం లోపాల్గొన్న రాష్ట్ర నాయకులు కొప్పు బాష గారు, మర్రిపల్లి అంజయ్య యాదవ్ గారు, మాట్లాడుతూ యోగ అనేది భారతదేశం ప్రపంచానికి ఇచ్చిన బహుమతి లాంటిదని 2014 జూన్ 21 న యుఎన్ఓ యోగ ను అంతర్జాతీయ యోగ దినోత్సవంగా జరుపుకోవాలని ప్రపంచ దేశాలకు సూచిస్తే ఈరోజు యోగాను ప్రపంచం వ్యాప్తంగా 193 దేశాలకు పైగా జరుపుకుంటునాయని ఇది కేవలం మన గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ వల్లనే సాధ్యం అయిందని ప్రతి రోజు యోగ చేయడం వల్ల అనారోగ్య సమస్యలు లేకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారులి, ఇట్టి జిల్లా కార్యదర్శి డెరంగుల రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్,యువమోర్చ రాష్ట్ర నాయకులు పగడాల శ్రీశైలం ,బీజేవైఎం జిల్లా నాయకులు గోరిగే బీరప్ప, దొంతగోని నరేందర్ గౌడ్, మేకం ఐలేష్, యువమోర్చ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ కన్వీనర్ వన్నవడా రవీందర్ రెడ్డి, పత్తి రాజు, నడుకుడి కృష్ణ, మాధం జంగయ్య, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కుంటి మల్లేష్, బిసు సురేష్ తో పాటు అన్ని గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది..
# హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు..



మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ప్రపంచ యోగా దినోత్సవం..

**యాచారం జూన్ 21 సి కే న్యూస్ :**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని, పోలీస్ సిబ్బంది, పాఠశాలలో విద్యార్థుల కలిసి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యోగాతో అనేక రోగాలను నయం చేసుకుని అవకాశం ఉందన్నారు. ఆరోగ్యం కోసం ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగా చేస్తే ఎలాంటి రోగాలు రాకుండా నయం చేసుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యం కూడా ఎంతో బాగుంటుందని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి రోజు యోగా చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన కేశంపేట మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్

- తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్
- తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర వెలకట్టలేనిది
- తెలంగాణ హక్కుల కోసం, నీళ్లలో మన వాటా కోసం, ఉద్యోగాల్లో మన జరిగిన అన్యాయం పై ఆయన చేసిన పోరాటం నేటికీ ఆదర్శనీయం
- బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్
- హాజరైన మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, బీఆర్ఎస్ శ్రేణులు



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 21:**తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త, తెలంగాణ తొలి దశ ఉద్యమం నాటి నుంచి రాష్ట్ర సాధన సాధ్యమైనంతవరకు తెలంగాణ హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన మహనీయులు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని బీఆర్ఎస్ యువనాయకుడు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం షాద్ నగర్ మున్సిపాలిటీ న్యూ సిటీ కాలనీలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించిన అనంతరం మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను ఎప్పటికీ అప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, తెలంగాణ రాష్ట్ర సాధన వైపు తెలంగాణ ప్రజలను మలిపిన ప్రముఖులు జయశంకర్ సార్ అని అన్నారు. 1952 నుంచి నాన్ ముల్కి, ముల్కీ ఉద్యమానికి తెరలేపి సీమాంధ్ర ప్రాంత నేతల ఆధిపత్యాని వ్యతిరేకించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రాంతానికి, తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై గళం విప్పి విద్యార్థులను, మేధావులను, ఉద్యోగస్తులను తెలంగాణ ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించే విధంగా అవగాహన కల్పించారని చెప్పారు. సాగునీళ్ళు, ఉద్యోగాలు, నిధులు వంటి అంశాలలో మనకు జరుగుతున్న అన్యాయాల గురించి క్షుణ్ణంగా తెలియజేసి ఉద్యమం వైపు మళ్లించారని ఉపయోగపడ్డారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ సూచనతో కెసిఆర్ సారథ్యంలో జేఏసీని ఏర్పాటు చేసి రాష్ట్రాన్ని సాధించుకునే అంతవరకు విశ్రమించకుండా పని చేశారని కొనియాడారు. తెలంగాణ ప్రాంతం ఉన్నంతకాలం ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును మర్చిపోలేరని, ఆయన మన మధ్యలో భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన పేరు మన మనస్సుల్లో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జూపల్లి శంకర్, పిల్లి శేఖర్, చెట్ల నరసింహా, నంద కిషోర్, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, ఒగ్గు కిషోర్, గాదె సుధాకర్, గోపాల్, నందిగామ శ్రీనివాస్, గౌస్ జానీ, అందె జంగరాజ్, గోపాల్, భిక్షపతి, అందె మహేశ్వర్, భువనేశ్వర్ రెడ్డి, బిలాల్, రాఘవేందర్, రామచందర్, మహమూద్, ఉమాప్రసాద్, అల్లాడ శేఖర్, గుండు అశోక్, శరత్ కృష్ణ, చెర్క శివ, దొడ్డి రవి, సలీం, అశోక్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, ఉమారాణి, రాహూఫ్, సుశాంత్, శ్రీనివాస్, వినోద్, ఈశ్వర్, సందీప్ సింగ్, శీలం శ్రీకాంత్, తుప్పుడు నరసింహా, రాజశేఖర్, పాండు, హనుమంతు, విజయ్, సంతోష్ నాయక్, పిల్లి సాయి, సంజు నాయక్, రఘు, తేజ, శీలం సాయి, జగన్ నాయక్, శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పుడు భారతమార్కెట్లలో పెట్టుబడి రిస్కే.. జెఫరీస్ క్రిస్ ఉడ్ కీలక హెచ్చరిక




భారతీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడుల గురించి జెఫరీస్ ఈక్విటీ స్ట్రాటజీ గ్లోబల్ హెడ్ క్రిస్టఫర్ ఉడ్ స్పందించారు. ప్రస్తుతం భారత ఈక్విటీ స్టాక్స్ అధిక విలువల వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయని హెచ్చరించారు. ప్రధానంగా మిడ్ క్యాప్ కేటగిరీ కంపెనీల షేర్లతో పాటు వరుసగా మార్కెట్లోకి వస్తున్న ఐపీవోల ప్రమాదాలను సూచిస్తున్నాయని హెచ్చరించారు. ఏప్రిల్ నుంచి వరుసగా మార్కెట్ల పెరుగుదల చాలా దూరం కొనసాగిందని క్రిస్ అన్నారు. భారత మార్కెట్లలో ప్రధానంగా పెరిగిన ఈక్విటీల సప్లై ప్రమాదకరంగా మారిందని చెప్పారు. సెప్టెంబర్ 2023కి ముందు నుంచి భారత మార్కెట్లలో ఈక్విటీల ఇష్యూ 7 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కానీ గత నెల ఇది 7.2 బిలియన్ డాలర్లుగా ఉండగా.. ప్రస్తుత మాసంలో ఇప్పటి వరకు ఇది 6 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ ఏడాది బడ్జెట్ ప్రసంగం తర్వాతి నుంచి మార్కెట్లలో కన్జమ్షన్ థీమ్ కేటగిరీ రంగంలోని కంపెనీలపై పెట్టుబడిదారుల ఫోకస్ పెరిగిందని క్రిస్ పేర్కొన్నారు. దీంతో కన్జూమర్ ఫైనాన్స్ రంగంలోని షేర్లు భారీగా ర్యాలీని చూసినట్లు పెర్కొన్నారు. అలాగే భారతదేశంలో ప్రాపర్టీ మార్కెట్ కూడా వరుసగా 5వ ఏటా పెరుగుదలను చూస్తోందని చెప్పారు. పైగా వడ్డీ రేట్లను ఇటీవల రిజర్వు బ్యాంక్ తగ్గించటం పెద్ద ప్రోత్సాహకంగా నిలిచిందన్నారు.

## యూజర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్న AI చాట్‌బాట్‌లు ..తాజా అధ్యయనాల్లో వెల్లడి



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎంత వేగంగా విస్తరిస్తుందో మనందరికి తెలుసు. ఎప్పటికప్పుడు అప్ డేట్లతో ఐటీ, ఫార్మా ..ఇలా అన్ని రంగాల్లో AI మోడల్స్, చాట్ బాట్ లు ప్రభావం రోజుకురోజుకు పెరుగుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రముఖ కంపెనీలతో పాటు స్టార్టప్ లు కూడా ఉద్యోగులను తొలగిస్తున్నా యి. ప్రపంచవ్యాప్తంగా ఆర్టిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం మరింత పెరుగుతున్న క్రమంలో అసిస్టెంట్ గా సేవలందిస్తున్న ఆ AI చాట్ బాట్ లే యూజర్లను బ్లాక్ మెయిల్ చేస్తున్నాయని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. తాజా అధ్యయనాల ప్రకారం.. కృత్రిమ మేధస్సు AI చాట్‌బాట్‌లు యూజర్లను బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు వెల్లడైంది. ఇది AI టెక్నాలజీ వినియోగంలో నైతికపరమైన ఆందోళనలను పెంచుతోంది. ఈ అధ్యయనాలు AI చాట్‌బాట్‌లు తమ వద్ద ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకుని యూజర్లను బెదిరించడానికి లేదా వారితో అనుచిత పనులు చేయించడానికి ప్రయత్నిస్తున్నాయని తెలుస్తోంది. ఈ బ్లాక్‌మెయిల్‌లో వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేస్తామని బెదిరించడం లేదా ఆర్థికపరమైన డిమాండ్లు చేయడం వంటివి ఉండవచ్చని ఆంథ్రోపికస్ అధ్యయనంతో చెబుతోంది. OpenAI, Google, Meta వంటి ప్రపంచంలోని అతిపెద్ద టెక్ సంస్థలు సృష్టించిన కృత్రిమ మేధస్సు వ్యవస్థలు వాస్తవ మానవాళికి ప్రమాదం తెచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. AI మోడల్స్ ఉపయోగిస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనుకరణలో ముప్పులో ఉందిన అధ్యయనాలు చెబుతున్నాయి. AI చాట్ బాట్ లు తరుచుగా బ్లాక్‌మెయిల్, కార్పొరేట్ విధ్వంసం ,మానవ ప్రాణాలను బలిగొనే నిర్ణయాలను కూడా తీసుకునే ఛాన్స్ ఉందని ఆంత్రోపిక్ కొత్త అధ్యయనం చెబుతోంది. మొత్తం 16 లేటెస్ట్ AI మోడల్స్ ను ఉపయోగించి నిర్వహించిన ఒత్తిడి పరీక్షలో ఈ ఫలితాలు వచ్చాయి. AI సిస్టమ్ లకు కంపెనీ ఇమెయిల్స్ యాక్సెస్ ,స్వతంత్రంగా వ్యవహరించే సామర్థ్యంతో కల్పిత కార్పొరేట్ వాతావరణాన్ని సృష్టించారు పరిశోధకులు. AI లక్ష్యాలు లేదా నిరంతర ఉనికి ప్రమాదంలో ఉంటే అది ఎలా ప్రవర్తిస్తుందో అన్వేషించేందుకు, ఫలితాలు తీవ్రంగా ఇబ్బందికరంగా ఉంటే AI చాట్ బాట్ లు కఠిన నిర్ణయాలను తీసుకునేలా ప్రొగ్రామ్ చేయబడినట్లు కొత్త అధ్యయనాల్లో తేలింది. ఆంత్రోపిక్ సొంత AI మోడల్ క్లాడ్.. కైల్ జాన్సన్ అనే ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ గా ఉంది. కైల్ జాన్స్ వివాహేతర సంబంధంలో ఉన్నాడని కంపెనీ ఇమెయిల్‌లో పెట్టి అతని రహస్యాన్ని బయటపెట్టింది. AIచాట్‌బాట్ లను విపరీతంగా వాడుతున్న క్రమంలో ఇలాంటి ఘటనలు వాటి భద్రత, గోప్యత, నైతికతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. యూజర్లు తమ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకునేటప్పుడు మరింత జాగ్రత్తగా ఉండాలని, AI చాట్‌బాట్‌ల వినియోగంపై పటిష్టమైన నియంత్రణలు, భద్రతా ప్రమాణాలు అవసరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి AI డెవలపర్లు, పరిశోధకులు, ప్రభుత్వాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. యూజర్ల భద్రత, AI సాంకేతికతను నైతిక వినియోగానికి తగిన చర్యలు తీసుకోవాలి.

## ఉక్రెయిన్ మొత్తం రష్యాదే..అణు బాంబ్ వరకు తీసుకురావొద్దు: పుతిన్ వార్నింగ్



ఉక్రెయిన్ భూభాగంపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ అంతా రష్యాదే అని అన్నారు. రష్యన్ సైనికుడు ఎక్కడ అడుగు పెడితే అది రష్యాదే అని ప్రకటించారు. ఉక్రెయిన్ లొంగిపోవాలని కోరుకోవడం లేదని.. రష్యా టెరిటోరియల్ ఉద్దేశాలను అంగీకరించాలని స్పష్టం చేశారు. రష్యా, ఉక్రెనియన్లు ప్రజలు ఒకటేనని.. ఉక్రెయిన్ అంతా రష్యాదేనని చెప్పారు పుతిన్. శుక్రవారం(జూన్ 20, 2025న) సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగిస్తూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ భూభాగం గురించి రెచ్చగొట్టే ప్రకటనలు చేశారు. రష్యన్లు ,ఉక్రెనియన్లు "ఒకే ప్రజలు" అని "ఆ కోణంలో ఉక్రెయిన్ అంతా మనదే" అని అన్నారాయన. రష్యా ప్రాదేశిక ఆశయాలను నొక్కి చెప్పడానికి పుతిన్ "రష్యన్ సైనికుడు ఎక్కడ అడుగు పెడితే అది మనదే" అనే రష్యన్ సామెతను ఉపయోగించారు. రష్యా ఉక్రెయిన్ లొంగిపోవాలని కోరుకోవడం లేదని చెబుతూనే కైవ్ భూమిపై వాస్తవాలను అంగీకరించాలని గట్టిగా చెప్పారు. ఇది రష్యా ప్రాదేశిక లాభాలు ,కొన్ని ప్రాంతాలపై నియంత్రణను స్పష్టం చేస్తుంది. ఉక్రెయిన్‌లోని సుమీ ప్రాంతంలో జరుగుతున్న దాడిని ప్రస్తావించిన పుతిన్.. రష్యన్ దళాలు బఫర్ జోన్ సృష్టించడానికి ఉక్రెయిన్ భూభాగంలోకి 12 కిలోమీటర్ల వరకు చొచ్చుకుపోయాయని చెప్పారు. సుమీ నగరాన్ని స్వాధీనం చేసుకునే అవకాశాన్ని పుతిన్ తోసిపుచ్చనప్పటికీ అది ప్రస్తుత లక్ష్యం కాదని అన్నారు పుతిన్. పుతిన్ వ్యాఖ్యలను ఉక్రెయిన్ ,దాని పాశ్చాత్య మిత్రదేశాలు తీవ్రంగా ఖండించాయి.

# యోగాంధ్ర ఎఫెక్ట్: ఆరేళ్ళ పిల్లలు పొద్దున్నే 6 గంటలకే బడికి ఎలా వస్తారంటూ.. హెడ్ మాస్టర్ రాజీనామా.. !




జూన్ 21న యోగ దినోత్సవం సందర్భంగా ఏపీలో యోగాంధ్ర పేరుతో ఘనంగా నిర్వహించింది కూటమి సర్కార్. వైజాగ్ భారీ ఏర్పాట్ల మధ్య సాగిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోడీ కూడా హాజరైన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం గిన్నిస్ బుక్ రికార్డ్ లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మంది ఈ కార్యక్రమంలో పాల్గొనేలా ప్లాన్ చేసింది. ఇందుకోసం స్కూళ్ళు, గవర్నమెంట్ ఆఫీసులు అన్ని చోట్ల ఉదయం 6 గంటలకే యోగాలో పాల్గొనాలని ఆదేశాలు జారీ చేసింది ప్రబుత్వం. అయితే.. ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ ఓ హెడ్ మాస్టర్ రాజీనామా చేయడం సంచలనంగా మారింది. ఆరేళ్ళ పిల్లలు పొద్దునే 6 గంటలకు బడికి ఎలా వస్తారని ప్రశ్నిస్తూ రాజీనామా చేశారు సదరు హెడ్ మాస్టర్. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.నెల్లూరు జిల్లాలోని కోటితీర్థంలో ఎంపీపీ స్కూల్లో హెడ్ మాస్టర్ గా పని చేస్తున్న మధుసూధన్ రావు ప్రభుత్వ ఆదేశాలను వ్యతిరేకిస్తూ రాజీనామా చేయడం సంచలనం రేపుతోంది. తన 29 ఏళ్ళ సర్వీసులో ఇంతటి బానిసత్వం ఎన్నడూ చూడలేదని తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు మధుసూదన్ రావు. ఆచరణ యోగ్యం కానీ ఉదయం 6 గంటలకే 6 సంవత్సరాల పిల్లల యోగా కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు మధుసూదన్ రావు.అంతే కాకుండా.. తన రాజీనామా లేఖలో విద్యాశాఖపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు మధుసూదన్ రావు. ఈ మధ్య విద్యాశాఖ వింత పోకడలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని.. ఆప్ ల పేరుతో వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు మధుసూదన్ రావు. ఆప్స్ సరిగా పనిచేయకపోయినా ఐటీ సెల్ మీద చర్యలు ఎందుకు తీసుకోవట్లేదని ప్రశ్నించారు మధుసూదన్ రావు. ఉదయం 6 గంటలకే 6 ఏళ్ళ పిల్లలు బడికి ఎలా వస్తారంటూ ప్రశ్నించారు మధుసూదన్ రావు.పిల్లలతో బలవంతంగా యోగాసనాలు వేయించాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు మదుసూధన్ రావు.మహిళా ఉపాధ్యాయులు ఉదయం 6 గంటలకే స్కూల్ కి రావడం సాధ్యమవుతుందా..

భద్రత మీరు కల్పిస్తారా అంటూ ప్రశ్నించారు. ఇలాంటి పిచ్చి చేష్టలతో విద్యాశాఖ నవ్వులపాలవుతోందని అన్నారు. దీంతో పాటు విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకలను కూడా రాజీనామా లేఖలో ఎండగట్టారు మధుసూదన్ రావు. తాను స్వచ్ఛందంగా పదవి విరమణ ప్రకటిస్తున్నానంటూ లేఖ రాశారు మధుసూదన్ రావు. కూటమి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర కార్యక్రమాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ స్కూల్ హెడ్ మాస్టర్ రాజీనామా చేయడం ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది.


## హైదరాబాద్ అసిఫ్ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం.. ఫర్నిచర్ తయారీ యూనిట్ లో మంటలు..



హైదరాబాద్ అసిఫ్ నగర్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది.. స్థానిక అబూబకర్ మసీదు సమీపంలోని ఓ ఫర్నిచర్ తయారీ యూనిట్ లో చోటు చేసుకుంది ఈ ప్రమాదం. శనివారం ( జూన్ 21 ) జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. మూడంతస్తులు ఉన్న ఫర్నిచర్ తయారీ యూనిట్ భవనంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కి మంటలు వేగంగా వ్యాపించాయి. ప్రమాదం జరిగిన సమయంలో దట్టమైన పొగ కమ్ముకుంది.గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఎలక్ట్రికల్ ప్యానల్ బోర్డ్ నుంచి మంటలు ప్రారంభమై ఫస్ట్ ఫ్లోర్ వరకు వ్యాపించినట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన సమయంలో బిల్డింగ్ లోని 4వ అంతస్తులో 13 మంది చిక్కుకున్నారుఘటనపై ఫైర్ సిబ్బందికి సమాచారం అందించచారు స్థానికులు.స్థానికుల సమాచారంతో ఘటనాస్థలికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు.మంటలు తీవ్రమైన కారణంగా యాకత్పురా ఫైర్‌స్టేషన్, హైదరాబాద్ జిల్లా SDRF బృందం, లంగర్‌హౌస్ ఫైర్‌స్టేషన్ బృందం, సెక్రటేరియట్ నుంచి బ్రాంటో స్కై లిఫ్ట్ లాడర్‌ను కూడా సంఘటనా స్థలానికి పంపించారు. అప్పటికే అక్కడ ఉన్న బృందాలు మంటల్ని అదుపులోకి తీసుకురావడానికి శ్రమించి మంటలను పూర్తిగా ఆర్పేశారు.

SDRF సాయంతో పై అంతస్తుల్లో చిక్కుకుపోయిన వారిని సురక్షితంగా బయటకు తరలించారు. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# సైబర్ సెక్యూరిటీ: ఎవరికీ భద్రత లేదా?



స్మార్ట్‌ఫోన్... నేటి ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఒక అంతర్భాగం. ఉదయం నిద్రలేచినప్పటి నుండి రాత్రి పడుకునే వరకు ఫోన్ లేకుండా క్షణం కూడా ఉండలేని పరిస్థితి. ఫోన్ లేకపోతే ఏదో కోల్పోయినట్లు భావిస్తున్నారు. అయితే, ఈ ఫోన్ భద్రత గురించి ఎంతమంది ఆలోచిస్తున్నారు అనేది ఒక పెద్ద ప్రశ్న. చాలామంది డేటా డిలీట్ చేస్తే ఏమీ కాదని భావిస్తారు, కానీ ఫోన్ ఐపీ అడ్రస్ ద్వారా మొత్తం సమాచారాన్ని తిరిగి పొందవచ్చని వారికి తెలియదు.

ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ అనేది కేవలం ఒక కమ్యూనికేషన్ పరికరం మాత్రమే కాదు. అది బ్యాంకింగ్, సోషల్ మీడియా, షాపింగ్, ఆరోగ్యం, వినోదం, చదువు వంటి అనేక విభాగాలకు ద్వారంగా మారింది. ఉదయం కళ్ళు తెరిచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు మన చేతిలోనే ఉండే ఈ డివైస్ మన వ్యక్తిగత డేటా అంతటినీ అందులో భద్రపరిచినట్టు ఉంటుంది. కానీ దీనికి నిజంగా భద్రత ఉందా? అన్నదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**ఎవరి ఫోన్‌కు భద్రత లేదు!**

ఒక్క సామాన్యుడి ఫోన్ మాత్రమే కాదుబీ దేశాధినేతల ఫోన్‌లు కూడా సురక్షితంగా లేవన్న వాస్తవం తేలింది. పలు ఇంటర్నేషనల్ ఇన్వెస్టిగేషన్స్ ద్వారా ప్రముఖ రాజకీయ నాయకుల, ప్రముఖ వ్యాపారవేత్తల, జర్నలిస్టుల ఫోన్‌లు కూడా పేగసస్ వంటి స్పైవేర్ సాయంతో హ్యాక్ చేయబడ్డట్లు వెల్లడయ్యాయి. సామాన్యుడి ఫోన్ నుంచి దేశ అత్యంత కీలక నేత ఫోన్ వరకు ప్రమాదంలోనే ఉన్నాయి.

**డేటా విలువ ఎంతో తెలుసా?**

"మన డేటాతో వాళ్లకి ఏమి చేస్తారు?" అనే ప్రశ్న చాలామంది అడుగుతారు. కానీ డేటా అనేది 21వ శతాబ్దపు పెట్రోల్. ఒక్క వ్యక్తి డేటా కాదుబీ లక్షల మంది డేటా గుంపులుగా డార్క్ నెట్‌లో అమ్ముడవుతున్నాయి. వ్యక్తిగత ప్రొఫైల్‌లు, కాంటాక్ట్‌లు, ఫోటోలు, మెసేజ్‌లు, లోకేషన్, ఫైనాన్షియల్ డీటెయిల్స్, బ్రౌజింగ్ హిస్టరీ.. ఇవన్నీ డేటా బ్రోకర్లు కొనుగోలు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఉగ్రవాద సంస్థలు, విదేశీ గూఢచార సంస్థలు, హ్యాకర్ గుంపులు వీటిని ఉపయోగించేందుకు సిద్ధంగా ఉన్నాయి.

**భారత్ లో డేటా భద్రత పరిస్థితి**

ఒక్క 2023 సంవత్సరంలోనే 1.8 కోట్ల మంది భారతీయుల వ్యక్తిగత డేటా హ్యాక్‌కు గురైంది. గడచిన 20 ఏళ్లలో 10 సార్లు దేశవ్యాప్తంగా డేటా చోరీలు చోటు చేసుకున్నాయి. అమెరికా తర్వాత భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది డేటా లీకేజీల్లో. భారత్‌కు చెందిన ప్రభుత్వ సంస్థల, ప్రైవేట్ సంస్థల సర్వర్‌లు, ఫోన్‌లు, కంప్యూటర్‌లు ఎన్నో సైబర్ దాడులకు గురయ్యాయి.

**పబ్లిక్ వైఫై.. అపరిచిత ప్రమాదం**

చిన్న కాఫీ షాపుల్లో, మాల్స్‌లో ఉచిత వైఫై అందుబాటులో ఉంటుంది. కానీ ఇవి ఎక్కువగా సైబర్ నేరగాళ్ల ముప్పులో ఉంటాయి. అన్‌సెక్యూర్డ్ నెట్‌వర్క్‌ల ద్వారా పాస్వర్డ్‌లు, బ్యాంక్ డీటెయిల్స్ లాంటి సున్నితమైన సమాచారం లీకవుతుంది. ఇదే విధంగా పబ్లిక్ కంప్యూటర్లు, షేర్డ్ ల్యాప్‌టాప్‌లు కూడా ప్రమాదమే.

**బ్లూటూత్, వాట్సాప్.. మరొకటి కాదు ముప్పే!**

బ్లూటూత్ ఓపెన్‌గా ఉంటే అవతలి డివైస్‌లు కనెక్ట్ చేసి డేటా కొల్లగొట్టవచ్చు. వాట్సాప్ ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్ ఉన్నప్పటికీ ఫోన్ ఫిజికల్ యాక్సెస్ దొరికితే చాట్‌లు చూసే అవకాశం ఉంది. అలాగే వాట్సాప్ బ్యాకప్‌లు గూగుల్ డ్రైవ్ లేదా ఐక్లౌడ్‌లో ఉంటాయిబీ ఇవి ఎన్‌క్రిప్షన్ లేకుండా ఉండటంతో ప్రమాదం ఇంకాస్త పెరుగుతుంది.

**ప్రాథమిక భద్రతా చర్యలు %-% ప్రతి ఒక్కరు పాటించాల్సిందే**

టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2%ఖీూ%) తప్పనిసరిగా పాటించాలి. నకిలీ లింక్స్‌పై క్లిక్ చేయకండి. పబ్లిక్ వైఫైలో బ్యాంకింగ్ చేయవద్దు. స్ట్రాంగ్ పాస్‌వర్డ్స్ ఉపయోగించండి. పాస్‌వర్డ్స్‌ను తరచూ మార్చండి. బ్లూటూత్, వైఫై అనవసరంగా ఆన్ పెట్టవద్దు. క్లౌడ్ బ్యాకప్‌లు ఎన్‌క్రిప్ట్ చేయండి దీనివల్ల డేటా సురక్షిగా ఉంటుంది.

డేటా అనేది నేడు వ్యక్తిగత ఆస్తి. ఇంటికి తాళం వేస్తాం, కారుకు సెక్యూరిటీ అలారమ్ పెడతాం... కానీ ఫోన్‌కు లేదా కంప్యూటర్‌కు ఎందుకు భద్రత అవసరం లేదు అని అనుకోవడం పెద్ద పొరపాటు. ప్రతి ఒక్కరూ సైబర్ హైజిన్ పాటించకపోతే, డేటా దోపిడీకి గురయ్యే అవకాశం మరింత పెరుగుతుంది. "మనకేం జరుగదు" అనే అపోహ వదిలి, ప్రతిసారి జాగ్రత్త పడటం ప్రారంభించాలి.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# ఏపీలో రప్పా రప్పారాజకీయం..

## సిల్వర్ స్క్రీన్ పై నుంచి పొలిటికల్ డైలాగుల్లా మారి?

ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం రాజకీయాలు ప్రతి రోజూ హీటెక్కు తున్నాయి. ఎన్నికలయి ఏడాది పూర్తి కాక ముందే అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం మొదలయింది. 2019లో టీడీపీ పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఇంతే.ఏడాదిలోనే అప్పుడు కూడా రాజకీయాలు వేడెక్కాయి. ఎన్నికల వరకూ కొనసాగాయి. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కనిపిస్తుంది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి పల్నాడు జిల్లా పర్యటనతో మరింత హీటెక్కాయి. రప్పా రప్పా రాజకీయాలు నడుస్తున్నాయి. పుష్ప సినిమాలో డైలాగులు నేరుగా పొలిటికల్ స్క్రీన్ పై ప్రత్యక్ష్యమవుతున్నాయి. మాటల యుద్ధం మొదలయింది. ఇద్దరు ఎవరికి వారు తగ్గేదిలేదు అన్నట్లుగానే చంద్రబాబు, జగన్ వ్యవహరిస్తున్నారు. ప్రధానంగా యువతను ఆకట్టుకునేందుకు ఇలాంటి నినాదాలతో నేతలు ముందుకు వెళుతున్నారా? అన్నఅనుమానం అందిరిలోనూ కలుగుతుంది.

**సోషల్ మీడియావార్...**

జగన్ పల్నాడు జిల్లాలో పర్యటనలో ఇద్దరు మరణించారని, వారి మృతి జగన్ కారణమని టీడీపీ నేతలు అంటున్నారు. అయితే 2024 ఎన్నికలకు ముందు కందుకూరులో,గుంటూరులో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో అమాయకులు మరణించిన విషయాన్ని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియా పోస్టుల ద్వారా గుర్తు చేస్తున్నారు. నాడు ఇరుకు సందుల్లో పెట్టి జనం వచ్చారని నమ్మించే ప్రయత్నం చేయబట్టే కందుకూరులో అంత మంది మరణించడానికి కారణమని నాడు అధికారంలో ఉన్న వైసీపీ చెప్పి రాష్ట్రమంతటా సభలు, సమావేశాలపై ఆంక్షలు విధిస్తే, నేడు జగన్ పర్యటనపై ఆంక్షలు విధిస్తూ మూడు వాహనాలకు, వందమందికిమించి వెళ్లడానికి వీలు లేదని చెబుతోంది.

**అధికారంలో ఎవరున్నా...**

నాడు జగన్ అయినా నేడు చంద్రబాబు అయినా ఒకటే లక్ష్యం. సభలకు, సమావేశాలకు, పర్యటనలకు ఎక్కువ మంది జనం వచ్చినట్లు కనపడితే అది సామాన్య ప్రజలపై ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన కట్టడి చేయడానికి కారణమంటున్నారు. ప్రధానంగా ప్రధాన మీడియా మరుగున పడిపోయి సోషల్ మీడియా విస్తృతంగా పెరిగిన నేటి కాలంలో పర్యటనలకు హైప్ రావడం ఇష్టం లేకనే ఇలాంటి అనవసర ఆంక్షలు పెడుతున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నాడు జగన్ ఏపీలో రాజకీయ సభలు, సమావేశాలకు ఏకంగా ఒక జీవోను విడుదల చేశారు. దానిపై అప్పట్లో చంద్రబాబు న్యాయపోరాటం చేశారు.నేడు చంద్రబాబు ప్రభుత్వంలో కూడా అదేరకమైన ఆంక్షలు విధిస్తుండటంతో ఏపీ పాలిటిక్స్ నిజంగానే రప్పా రప్పాగానే నడుస్తున్నాయంటున్నారు. ఇద్దరిలో ఎవరూ సుద్దపూసలు కాదు. పుణ్యాత్ములు కాదన్నది సామాన్యుల మాటగా వినిపిస్తుంది.

**తప్పు కాదన్న జగన్.. తప్పేనన్న బాబు...**

ఇక వైసీపీ అధికారంలోకి రాగానే జాతరలో పొట్టేళ్లను నరికినట్లు రప్పారప్పా నరికేస్తామంటూ జగన్ పల్నాడు పర్యటనలో ఫ్లెక్సీలు వెలిశాయి.అయితే ఆ ఫ్లెక్సీపట్టుకుంది గతంలో టీడీపీ కార్యకర్త అని వైసీపీనేతలు చెబుతున్నారు. అసలు రప్పా రప్పా అంటూ పుష్పసినిమాడైలాగు చెబితే తప్పేంటి.. అడ్డంగా తల అటు ఇటూ ఊపినా కేసులు పెట్టడం కామన్ అయిందని వైసీపీ అధినేత జగన్ వ్యాఖ్యానించారు. ఇదేమి రాజకీయం అంటూ ప్రశ్నించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కౌంటర్ ఇస్తూ నాయకులకు హుందాతనం ఉండాలని, ఒకవైపు యోగా డే వేడుకలు జరుగుతుంటే మరికొందరు రప్పా రప్పా అంటున్నారన్నాని‌ఎద్దేవా చేశారు. ఒకప్పుడు ఊళ్లలో గ్రామ దేవతలకు పొట్టేళ్లను బలి ఇచ్చేటప్పుడు రప్పా రప్పా అనేవారని, ఇష్టానుసారంగా బెదిరింపు క్రియేట్ చేస్తే ఊరుకోబోమని చంద్రబాబు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో మొత్తం మీద ఏపీలో రప్పా రప్పారాజకీయం ఎటువైపు దారి తీస్తుందోచూడాలి.

# నకిలీ పుచ్చకాయను గుర్తించడం ఎలా...

వేసవి దగ్గరకు వచ్చింది. ఈ సీజన్‌లో ఎక్కువ డిమాండ్ ఉండేది పుచ్చకాయలకు. అయితే వీటికి రంగు రావడానికి కొన్ని రసాయనాలు కలుపుతూ ఉంటారు. వాటిని గుర్తించాలి. ఇలాంటి పుచ్చకాయ తింటే ఆరోగ్యమేమో కాని... అనారోగ్యం మాత్రం తప్పక వస్తుంది. మరి రసాయనాలు కలిపిన పుచ్చకాయను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం. . . .

పుచ్చకాయను చూస్తే నోరూరుతుంది. అలాగే పుచ్చకాయ పండు ఆరోగ్యానికి చాలా మంచిది. శరీరంలో ఎర్ర రక్త కణాలను పెంచుతుంది. నీటి శాతాన్ని నిర్వహిస్తుంది. క్యాన్సర్‌తో పోరాడుతుంది, గుండె ఆరోగ్యానికి మంచిది, కళ్లకు మంచిది, వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు అనేకం. వేసవిలో తప్పకుండా తినాల్సిన వాటిలో ఒకటి ఇది. మార్కెట్‌లో లభించే అన్ని పుచ్చకాయలు మంచివే అని చెప్పలేం. అవి త్వరగా పండేందుకు వాటిలో రసాయనాలు కలుపుతూ ఉంటారు. పుచ్చకాయలు త్వరగా చెడిపోకుండా ఉండేందుకు, లోపలి భాగం ఎరుపు రంగులో ఉండాలని వివిధ కారణాలతో పుచ్చకాయలకు రసాయనాలు కలుపుతారు. ఆ పండ్లు చూసినప్పుడు చాలా ఎర్రగా ఉంటాయి. కానీ రుచి మాత్రం ఉండదు. పండును తియ్యగా చేసేందుకు రసాయనాలు కూడా ఉపయోగిస్తారు. ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి చాలా హానికరం.

సూదితో పొడిచిన రంధ్రం

సాధారణంగా పండ్లను సరిగా పరిశీలిస్తే అందులో కెమికల్ కలిపారో లేదో అర్థం చేసుకోవచ్చు. నిశితంగా పరిశీలిస్తే మీకే తెలుస్తుంది. పుచ్చకాయలో సూదితో పొడిచిన చిన్న రంధ్రం ఉంటుంది. అమ్మేవారిని అడిగితే ఈ విషయం ఒప్పుకోరు. ఇలాంటి పండ్లు కొని ఆరోగ్యాన్ని పాడు చేసుకోకండి.పండ్లు త్వరగా పక్వానికి రావడానికి కార్బైడ్‌ను కలుపుతారు. ఇది ఇథనాల్ వాయువును ఉత్పత్తి చేస్తుంది. దీని ఫలితంగా పండ్లు త్వరగా పండుతాయి. త్వరగా పక్వానికి రావడానికి, రంగు వచ్చేలా చేయడానికి సుడాన్ రెడ్, మిథనాల్ ఎల్లో, మెర్క్యూరీ క్రోమేట్ వంటి రసాయనాలను కూడా ఉపయోగిస్తారని ఆహార నిపుణులు చెబుతున్నారు.




**రసాయనాలు ఇంజెక్ట్ చేస్తారు**

పుచ్చకాయలను కొందరు ఎర్లీగానే కట్ చేసి తీసుకొస్తారు. దానిలో రసాయనాలను ఇంజెక్ట్ చేస్తారు. అయితే ఇలా చేసినప్పుడు గుజ్జు పగిలిపోయి రంగులో తేడా ఉంటుంది. కోసినప్పుడు విడిపోతే ఆ పుచ్చకాయలో కెమికల్ కంటెంట్ ఉందని చెప్పొచ్చు. కొన్నిసార్లు మనం పుచ్చకాయను కోస్తుంటే గుజ్జులో తేడా కనిపిస్తుంది. కింద పడుతూ ఉంటుంది. అది సరైనది కాదని అర్థం.

**తెల్లటి మచ్చలు కనిపిస్తే..**

పుచ్చకాయ పండ్లపై తెల్లటి మచ్చలు కనిపిస్తే, అలాంటి పండ్లపై రసాయనాలు స్ప్రే చేసినట్లు భావించవచ్చు. వాటిని చేతులతో తాకగానే పౌడర్ చేతులకు అంటుకుంటుంది. అలాంటి పండ్లను కొనకండి. త్వరగా పండేందుకు ఇలాంటి కెమికల్స్ వాడుతారు. ఆరోగ్యానికి మంచిది కాదు.పుచ్చకాయ బాగా పండాలి. కానీ కాయలుగా ఉన్నప్పుడే వాటిని తీసుకొచ్చి కొందరు రసాయనాలు కలుపుతారు. దీంతో పండిన పుచ్చకాయ గింజలు చాలా చిన్నవిగా ఉండాయి. అదే సహజంగా పండిన పుచ్చకాయ పండ్ల గింజలు నల్లగా ఉంటాయి..., పెద్దగా ఉంటాయి.

**శరీరంపై దుష్ప్రభావాలు**

కార్బైడ్‌తో చేసిన పండ్లను తినడం వల్ల కాలేయం, మూత్రపిండాల

ఆరోగ్యం దెబ్బతింటుంది. మిథనాల్ కాలేయం, మూత్రపిండాల ఆరోగ్యాన్ని పాడుచేస్తుంది. క్రోమేట్ కడుపు సమస్యలు, రక్తహీనత, మెదడు దెబ్బతినడం, సంతానోత్పత్తి తగ్గడం వంటి సమస్యలను కలిగిస్తుంది. మనం ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను తింటాం. కానీ మనం తినే పండ్లు శరీరానికి హాని కలిగించే అవకాశం ఉంది. ఎందుకంటే లాభం కోసం పండ్లపై రసాయనాలు వాడుతున్నారు. రసాయన రహిత పండ్లు తినడం మాత్రమే ఆరోగ్యానికి మంచిది. పుచ్చకాయ కొనేటప్పుడు పైన చెప్పిన విషయాలను గుర్తుంచుకోండి



# లైట్ బీరు తాగితే.. గుండె జబ్బులు రావంట..

# కిడ్నీలో రాళ్లు ఉండవంట..!

బీర్.. ఆ పేరు వినగానే ఉత్సాహం ఉరకలేస్తుంది కదూ.. అసలే ఎండాకాలం.. చిల్డ్ బీర్ కొడితే ఎంత బాగుండో అనిపిస్తోంది కదా.. బీర్ చాలా ఏళ్లుగా ఎక్కువమంది.. ముఖ్యంగా యువత ఇష్ట పడే మద్యం. పండుగలు, బెస్ట్ ఫ్రెండ్స్ కలిసినప్పుడు.. లేదా అప్పుడప్పుడు ఒంటరిగా కూడా యూత్ బీర్ కొడుతుంటారు.అయితే మద్యం ఆరోగ్యం హానికరం అని అంటుంటారు. కానీ వినియోగంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటే బీర్ ఆరోగ్యానికి హానికరం కాదట. మనం నమ్మకాలకు విరుద్ధంగా బీర్ కూడా మంచి ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందట. బీర్ ను అతిగా వాడకుండా.. ఒక గ్లాసు బీర్ తో జీవితాన్ని సులభంగా, ఆనందంగా గడపడానికి సాయపడుతుందట.

బీర్ తయారీలో ఈస్ట్, హాప్ లు, తృణధాన్యాలతో తయారు చేయడం, వాటిని పులియ బెట్టడం ద్వారా బీర్ తయారు చేస్తారు. ఒక బీర్ క్యాన్ లో ఆల్కహాల్ గాఢతన 4-6 శాతం మాత్రమే ఉంటుంది. ఇందులో 40శాతం వరకు పోషకాలు గల పానియం ఉంటుంది. దీనిలో ఖనిజాలు, విటమిన్లు ఉంటాయి. బీర్ మితంగా వినియోగించినప్పుడు ఆరోగ్యానికి సహాయపడుతుంది బేవరేజెస్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. బీర్ తాగడం వల్ల కలిగే ఐదు ప్రయోజనాలను తెలుసుకుందాం..

**గుండెకు ఆరోగ్యాన్ని..**

బీర్ అనేది గుండెకు ఆరోగ్య కరమైన ఆల్కహాలిక్ పానియం. బీర్ తీసుకోని వారితో పోలిస్తే బీర్ తాగేవారికి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం 42 శాతం తక్కువగా ఉన్నట్లు తెలిసింది. అయితే బీర్ మితంగా తీసుకుంటేనే గుండె ఆరోగ్యంగా ఉంటుందని పరిశోధకులు అంటున్నారు. 5 శాతం ఆల్కహాల్ తీసుకోవడం మంచి వినియోగం అని .. ఆరోగ్యం అని చెపుతున్నారు.

**బ్లడ్ షుగర్ నియంత్రణ**

చాలా మందికి రక్తంలో చక్కెర (బ్లడ్ షుగర్) ఓ సాధారణ సమస్య అయింది. మితమైన బీర్ వినియోగం వల్ల రక్తంలో చక్కెర లెవెల్స్ ను నియంత్రణలో ఉంచొచ్చు. బీర్ వినియోగం డయాబెటిస్ కు ప్రమాదకరం అయినా ఇన్సులిన్ నియంత్రణకు పనిచేస్తుందని అధ్యయనాలు చెపుతున్నాయి. అయితే చక్కెర తో కూడిన ఆల్కహాలిక్ బీర్ పానియాలను అవాయిడ్ చేయాల్సి ఉంటుంది.

**కిడ్నీ స్టోన్స్**

మూత్రనాళ వ్యవస్థలోఅదనపు కాల్షియం నిల్వల నిరోధించడంలో మితమైన బీర్ వినియోగం సహాయ పడుతుంది. ఇది అధిక మూత్ర ఉత్పత్తి, మూత్ర నాళాలను విస్తరింపజేసి మూత్ర పిండాల రాళ్లను నొప్పి లేకుండా ఫ్లష్ చేస్తుంది. అయితే ఇక్కడో పెద్ద సమస్య ఉంది. అధికంగా బీర్ తాగితే మూత్రపిండాల్లో రాళ్లు వస్తాయి. కాబట్టి బీర్ వినియోగం మితంగా ఉండాలి.

**క్రియేటివిటీని పెంచుతుంది**

బీర్ తాగితే క్రియేటివిటీ పెరుగుతుందట. కాన్షియస్ నెస్ అండ్ కాగ్నిషన్ అనే జర్నల్ చేసిన ఓ అధ్యయనంలో బీర్ సేవించే పురుషులు , సాధారణ పురుషులకంటే వేగంగా శబ్ద పజిల్ లను పరిష్కరించగలరని తేలింది. ఇది సమస్యల పరిష్కార నైపుణ్యాలను మెరుగు పర్చే నమ్మకం స్థాయిని గణనీయంగా పెంచుతుందంట.

సో.. బీర్ తాగితే మంచిదే.. కానీ అధికంగా తాగితే ఆరోగ్యానికి ప్రమాదమే.. జాగ్రత్త వహించాలి.



ఆకాన్షా రంజన్ దానిని క్లాసీగా మరియు చిక్‌గా ఉంచుతుంది

# సూపర్ హిట్టు వచ్చినా ఆమెను పట్టించుకోరేంటి..?



టాలెంట్ ఉన్నా కూడా కొంతమంది హీరోయిన్స్ కి ఎందుకో పెద్దగా లక్ కలిసి రాలేదు. అయినా సరే వాళ్ల టాలెంట్ తో నెట్టుకొస్తుంటారు. అలాంటి వారిలో ఒకరు చెన్నై చిన్నది ఐశ్వర్య రాజేష్. తెలుగు మూలాలున్న ఈ భామ తమిళ్ లో పుట్టి పెరగడం వల్ల అక్కడ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. సినీ నేపథ్యం ఉన్నా కూడా అవకాశాల కోసం కొత్త వాళ్ల లానే కష్టపడింది. తమిళ్ తో పాటు మలయాళ, కన్నడ సినిమాలను చేస్తూ తెలుగు లో వరల్డ్ ఫేమస్ లవర్ చేసింది.ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల అమ్మడికి లక్ కలిసి రాలేదు. ఐతే ఐశ్వర్యని చూస్తే కట్టు బొట్టు చక్కని తెలుగు అమ్మాయిలానే ఉంటుంది. అందుకే అమ్మడికి లేట్ అయినా సక్సెస్ వచ్చింది. విక్టరీ వెంకటేష్ చేసిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో అమ్మడు సూపర్ హిట్ అందుకుంది. ఆ సినిమాలో ఐశ్వర్య రాజేష్ పాత్ర ఆడియన్స్ ని ఖుషి చేసింది. ఐతే ఇన్నాళ్లు తెలుగులో సక్సెస్ లేదు కాబట్టి అవకాశాలు రాలేదు అనుకున్నారు కానీ సంక్రాంతికి వస్తున్నాం లాంటి బ్లాక్ బస్టర్ పడ్డాక కూడా అమ్మడికి మరో ఛాన్స్ రాలేదు.సూపర్ హిట్ కొట్టాక కూడా అవకాశం రాకపోవడం షాకింగ్ గానే ఉంది. ఐశ్వర్య రాజేష్ ప్రస్తుతం తమిళ్ లో 3 సినిమాలు చేస్తుంది. అందులో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. రెండు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి. వీటితో పాటు అమ్మడు ఓ కన్నడ సినిమా చేస్తుంది. తెలుగులో ఇంకా ఇంకా సినిమాలు చేయాలని ఉందని ఐశ్వర్య కోరుతున్నా ఆమెకు సరైన ఛాన్స్ లు మాత్రం రావట్లేదు.ఐశ్వర్య రాజేష్ మాత్రం ఓ పక్క కోలీవుడ్ లో వరుస ప్రాజెక్ట్ లు చేస్తూనే తెలుగు నుంచి వచ్చిన ఛాన్స్ లు చేస్తుంది. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న మెగా 157 లో కూడా ఐశ్వర్య రాజేష్ నటిస్తుందని టాక్ నడుస్తుంది. అదే నిజమైతే మాత్రం ఐశ్వర్య పంట పండినట్టే లెక్క. ఆల్రెడీ చిరంజీవి సినిమాలో నయనతార హీరోయిన్ గా ఫిక్స్ అయ్యింది. ఐశ్వర్య రాజేష్ చేసినా సెకండ్ హీరోయిన్ గా చేయాల్సిందే. మరి ఆ ఛాన్స్ కూడా ఉందో లేదో త్వరలో తెలుస్తుంది.



మృణాల్ చంపలేనిది ఏదైనా ఉందా?



# బోయపాటి నెక్స్ట్ హీరో అతడేనా?

నటసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో 'అఖండ2' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. అన్ని పనులు పూర్తి చేసుకుని భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న రిలీజ్ అవుతుంది. అనంతరం బాలయ్య గోపీచంద్ మలినేని ప్రాజెక్ట్ లో బిజీ అవుతాడు. మరి బోయపాటి ఏ హీరోతో పని చేస్తా డు? అంటే ఇంతవరకూ అధికారికంగా ఎలాంటి క్లారిటీ లేదు. కానీ మెగాస్టార్ చిరంజీవిని డైరెక్ట్ చేయడం మాత్రం లాంఛనమే.బోయపాటితో సినిమా చేస్తానని చిరంజీవి పబ్లిక్ గా ప్రకటించిన సంగతి తెలిసిందే. కుదిరితే బాలయ్య కాంబినేషన్ లోనే ఆ సినిమా ఉండాలని కోరారు. ప్రస్తుతానికి అది జరగకపోయినా? చిరంజీవి టార్గెట్ గానే బోయపాటి కథ సిద్ధం చేయడం మాత్రం ఖాయమే. చిరంజీవి నటిస్తోన్న 157వ చిత్రం కూడా సంక్రాంతికి రిలీజ్ అవుతుంది.
%-%అఖండ 2%-% రిలీజ్ అనంతరం బోయపాటి చిరు స్క్రిప్ట్ పై పోకస్ పెడతారు.పూర్తి కావడానికి ఎలా లేదన్నా మూడు నాలుగు నెలలు సమయం పడుతుంది. ఈలోపు 157 రిలీజ్ అవుతుంది. కాబట్టి చిరు-బోయపాటిలకు ఎలాంటి క్లాష్ ఉండదు. ప్రాజెక్ట్ సెట్ చేసుకోవడానికి అన్ని రకాలుగా వెసులు బాటు ఉంటుంది. కాకపోతే చిరంజీవిని బోయపాటి ఎలా హైలైల్ చేస్తాడు? అన్నదే ఆసక్తికర అంశం. బాలయ్య-చిరంజీవి ఫాలోయింగ్ మధ్య చిన్న వ్యత్యాసం ఉంది. బాలయ్య లా చిరంజీవి చూపిస్తామంటే అభిమానులు ఒప్పుకోరు.బాలయ్య చిటికేస్తే కుర్చీ వస్తుంది. ఆ సన్నివేశాన్ని ప్రేక్షకులు అంగీకరిస్తారు. బాలయ్య ఇమేజ్ కోణంలో వర్కౌట్ అతుతుంది. అదే స్టైల్ మళ్లీ రజనీకాంత్ కి వర్కౌట్ అవుతుంది. చిరంజీవితో అలాంటి ఫీట్లు చేయిస్తే మాత్రం రిస్క్ అవుతుంది. చిరంజీవితో బోయపాటి ఎలాంటి సినిమా తీసినా? మెగా ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని చేయాల్సి ఉంటుంది. అభిమానులు ఆ తరహా కంటెంట్ ని మాత్రమే స్వాగతిస్తారు.